

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త
తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 10 | సంచిక : 241 | సోమవారం | 18 మే 2026 | పేజీలు 8 | వెల : 05


# పర్యాటకం.. ఏపీ పురోగతి



- రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఊతమిచ్చేలా రోడ్ మ్యాప్
- జగన్నత్తోట ప్రభల ఉత్సవంతో వెల్లివిరిసిన సాంస్కృతిక శోభ
- ఏపీ పర్యాటకానికి నీతి ఆయోగ్ కితాబు

**అమరావతి**

పర్యాటకరంగంలో ఆంధ్రప్రదేశ్ ఎంతో పురోగతి సాధిస్తోంది. భవిష్యత్తులో మరింత పర్యాటక శోభ కల్గించేలా, రాష్ట్ర ఆర్థికాభివృద్ధి జరిగేలా ప్రభుత్వం రోడ్ మ్యాప్‌ను తయారు చేసింది. టూరిజం అభివద్ధితో రాష్ట్రానికి పెట్టుబడులు సాధించేలా... యువతకు ఉద్యోగ–ఉపాధి అవకాశాలు మెరుగయ్యేలా పక్కా ప్రణాళికతో టూరిజం శాఖ వ్యవహరిస్తోంది. అన్ని ఇజంలు పక్కకు పోతాయని... టూరిజమే మిగులుతుందనే మాటను వివిధ సందర్భాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతూ ఉంటారు. ఇదే థియరితో పర్యాటకాభివద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇదే సమయంలో పవన్ కళ్యాణ్ టూరిజం అభివద్ధికి విలువైన సలహాలు ఇస్తున్నారు. రాష్ట్రంలో ప్రతి జిల్లాలోనూ అద్భుతమైన పర్యాటక - మిగతా3లో



## 11శతాబ్దం నాటి చోళ వారసత్వ సంపద తిరిగి భారత్‌కు

- ప్రధాని మోదీకి అప్పగించిన నెదర్లాండ్స్
- నెదర్లాండ్స్ నుంచి భారత్‌కు విజయవంతంగా తిరిగి రానున్న చోళ రాగి ఫలకాలు
- “ప్రతి భారతీయుడికి ఇది ఒక ఆనందకరమైన క్షణం!
- ఇతర దేశాలు దొంగిలించిన వారసత్వ సంపదను తిరిగి పొందే విషయంలో భారత్ ప్రపంచవ్యాప్తంగా సాధిస్తున్న విజయాలకి ఇది నిదర్శనంగా నిలిచింది
- ఇదిలా ఉండగా భారత్, నెదర్లాండ్స్ దేశాలు తమ సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి పెంచుకున్నాయి

## ‘ఆంధ్రా ప్యారిస్’పై ప్రభుత్వం ఫోకస్



- మారుతున్న మూడు కాలువల రూపురేఖలు
- ఆంధ్రా ప్యారిస్‌గా గుర్తింపు పొందిన తెనాలి
- ప్యారిస్‌లో మాదిరి ఈ ప్రాంతంలోనూ మూడు కాలువలు ప్రవాహం
- బోట్ షికారు అందుబాటులోకి తీసుకురావాలనే ఆలోచనలో ప్రభుత్వం

## బ్లూ, గ్రే కాలర్ ఉద్యోగాలే టార్గెట్




- తగ్గేదే లే అనే రేంజులో మహిళలు, ఫ్రెషర్స్ పోటీ
- మెరుగైన వేతనం, మంచి జాబ్ కోసం వలసలకూ రెడీ
- సుదూరాల్లోని ఉద్యోగాల కోసమూ దరఖాస్తుల వెల్లువ
- తగ్గేదే లే అనే రేంజులో మహిళలు, ఫ్రెషర్స్ పోటీ
- టైర్–2 నగరాల్లోనూ అపార ఉద్యోగ అవకాశాలు

## కేరళ కొత్త మంత్రివర్గం ఖరారు!

- ప్రమాణ స్వీకారానికి ముందే ప్రకటించిన సతీశన్
- కేరళలో సోమవారం కొలువుదీరనున్న యూడీఎఫ్ ప్రభుత్వం
- సీఎంగా ప్రమాణస్వీకారం చేయనున్న వీడీ సతీశన్
- హాజరుకానున్న ఖర్గే, రాహుల్, ప్రియాంక, ఇతర సీనియర్ నేతలు
- కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంలు కూడా హాజరయ్యే అవకాశం






## నిర్మాణ దశలోనే అమరావతి అందరి దృష్టిని ఆకర్షిస్తోంది

- స్ఫూర్తిదాయక గాథలను పంచుకున్న లోకేశ్
- అమరావతి క్వాంటం వ్యాలీ ఒక గొప్ప స్ఫూర్తిగా నిలుస్తుందన్న లోకేశ్
- ఎక్స్ వేదికగా స్ఫూర్తిదాయక గాథలను పంచుకున్న మంత్రి
- క్వాంటం నిర్మాణంలో యువత కృషి అభినందనీయమని కితాబు

**అమరావతి**

రాజధాని అమరావతి నిర్మాణ దశలోనే, భవిష్యత్తు కోసం కలలు కనే నూతన సృష్టికర్తలు, శాస్త్రవేత్తలు, పరిశోధకులు తదితరులను ఆకర్షిస్తోందని ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. అమరావతిపై ఉన్న నమ్మకానికి, మన ప్రతిష్ఠాత్మక లక్ష్యాలకు, ఉజ్వల భవిష్యత్తుకు ఇదొక శక్తివంతమైన సందేశమని మంత్రి అభిప్రాయపడ్డారు. - మిగతా3లో

## ప్రపంచ టెలీకమ్యూనికేషన్ దేశాల భవిష్యత్తుకు కీలకం

- ఏపీ విద్యార్థులకు అద్భుతమైన అవకాశం: సీఎం చంద్రబాబు
- ప్రపంచస్థాయి క్వాంటం వ్యవస్థ దిశగా మరో ముఖ్యమైన అడుగు
- దేశీయ సాంకేతిక పరిజ్ఞానంతో క్వాంటం వ్యాలీ ఆవిష్కరణలు, పరిశోధనలు
- ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు పోస్టు



**అమరావతి**

ప్రపంచ టెలీకమ్యూనికేషన్, సమాచార సమాజ దినోత్సవాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు ‘ఎక్స్’ వేదికగా ఓ పోస్టు పెట్టారు. సురక్షితమైన సమాచార మార్పిడి, నమ్మకమైన డిజిటల్ మౌలిక సదుపాయాలు, సైబర్ స్థితిస్థాపకత దేశ భవిష్యత్తుకు అత్యంత కీలకమని ఈ దినోత్సవం మనకు గుర్తుచేస్తోందని ట్వీట్ చేశారు. ఏప్రిల్ 14న ‘క్వాంటం కంప్యూటింగ్ రిఫరెన్స్ ఫెసిలిటీస్’ ప్రారంభోత్సవం తర్వాత, అమరావతి క్వాంటం వ్యాలీ ఆవిష్కరణలు, పరిశోధనలు, దేశీయ సాంకేతిక పరిజ్ఞానంతో ప్రపంచ - మిగతా3లో

## రష్యాపై భారీ డ్రోన్లతో ఉక్రెయిన్ దాడి



- భారతీయ కార్మికుడితో సహా నలుగురు మృతి
- రష్యాలోని భారత రాయబార కార్యాలయం ఈ విషయాన్ని ధృవీకరించింది
- భారతీయ కార్మికులకు అవసరమైన సహాయం అందించడానికి కంపెనీ యాజమాన్యం, స్థానిక అధికారులతో కలిసి పనిచేస్తోంది’



## మోదీజీ.. నీట్ పేపర్ లీకేజీపై సమాధానం చెప్పండి

- ప్రధానిని ప్రశ్నించిన రాహుల్ గాంధీ
- “నీట్ 2024 : పేపర్ లీకైంది. పరీక్ష రద్దైంది
- మంత్రి మాత్రం రాజీనామా చేయలేదు



## బంగాల్‌లో చక్రం తిప్పిన ఆర్ఎస్ఎస్

- కమల వికాసానికి సంఘ్ పక్కా వ్యూహం.. పెద్దసంఖ్యలో ఆర్ఎస్ఎస్ శాఖల ఏర్పాటు
- బంగాల్‌లో బీజేపీ విక్టరీలో ఆర్ఎస్ఎస్‌దే కీలక పాత్ర
- టర్నింగ్ పాయింట్లుగా మారిన ఆర్ఎస్ఎస్ చీఫ్ 2025 పర్యటనలు
- ఇంటింటి ప్రచారం నుంచి సోషల్ మీడియా దాకా అన్నింటా ఆర్ఎస్ఎస్ వాణి

# పర్యాటకం.. ఏపీ పురోగతి

-మొదటిపేజీ తరువాయి

ప్రాంతాలు... ఆధ్యాత్మిక కేంద్రాలు... దేవాలయాలు ఉన్నాయి. వీటిని ఇంటిగ్రేట్ చేయడం.. ప్రాచుర్యం కల్పించడం.. ఆయా ప్రాంతాల్లో అభివద్ధికి చర్యలు తీసుకోవడంతో వివిధ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ప్రముఖ సంస్థలు ముందుకు వస్తున్నాయి. అందర్నీ ఆకట్టుకునేలా టూరిజం పాలసీ 2024--29ని ప్రభుత్వం రూపొందించారు. రాబోయే ఐదేళ్ల కాలానికి స్పష్టమైన రోడ్ మ్యాప్‌తో సరికొత్త పర్యాటక విధానాన్ని కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టింది. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ విధానంలో పెట్టుబడులను ఆకర్షించడమే ఈ పాలసీ ప్రధాన లక్ష్యం. దీంతోపాటు... పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించి.. ఇన్వెస్టర్లకు క్యాపిటల్ సబ్సిడీలు, ఎ ఖీ రీయింబర్స్‌మెంట్, స్టాంప్ డ్యూటీ మినహాయింపు వంటి రాయితీలను అందించేలా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంది. దేశంలో తొలిసారిగా టూరిజం ల్యాండ్ అలాట్‌మెంట్ పాలసీ 2025ను ప్రవేశపెట్టి పారదర్శక పద్ధతిలో భూ కేటాయింపులు చేస్తూ భారీ పెట్టుబడులకు మార్గం సుగమం చేశారు. అదే విధంగా క్యారవాన్ టూరిజం, హోమ్‌స్టే, బి--బి (అ--అ) విధానాల ద్వారా పర్యాటక రంగాన్ని అభివద్ధికి చర్యలు చేపడుతున్నారు. ప్రభుత్వం తీసుకున్న చర్యలతో పర్యాటక రంగంలో పెట్టుబడులు పెద్ద ఎత్తున వచ్చాయి. రెండేళ్ల కాలంలో రూ. 20 వేల కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టేందుకు వివిధ కంపెనీలు ముందుకు వచ్చాయి. అలాగే 117 ఎంఓయూలు కుదుర్చుకోగా, వీటి ద్వారా 1,22,637 మందికి ఉపాధి లభించనుంది.రాష్ట్రాన్ని ఒక సమగ్ర పర్యాటక గ్రిడ్‌గా మారుస్తూ విశాఖ, అరకు, రాజమహేంద్రవరం, అమరావతి, శ్రీశైలం, గండికోట, తిరుపతిలలో 7 యాంకర్ హబ్‌లు, 25కు పైగా ప్రత్యేక సర్క్యూట్‌లను అభివద్ధి చేస్తున్నారు. కార్డెలియా సంస్థ ద్వారా విలాసవంతమైన



క్రూయిజ్ ప్రయాణాలు, టైడా వద్ద లగ్జరీ టెంట్ సిటీలు, ఈజ్ మై ట్రిప్ సహకారంతో హెలీ టూరిజం, లక్స్ క్యారవాన్స్ ద్వారా క్యారవాన్ పర్యాటకం, అరకు లోయలు, లంబసింగి, గండికోట వంటి గ్రీన్ రిసార్టులు, కారవాన్ టూరిజం అభివద్ధికి చర్యలు తీసుకున్నారు. ఇక నదులపై తేలియాడే హౌస్ బోట్లను రాష్ట్ర పర్యాటకంలో ప్రవేశపెట్టారు. మొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా 14 ప్రాంతాలలో దాదాపు 30 రకాల వినూత్న కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. తిరుమల, శ్రీశైలం, విజయవాడ కనకదుర్గమ్మ ఆలయం, అంతర్వేది, సింహాచలం, రాయలసీమ ఆధ్యాత్మిక క్షేత్రాలను అనుసంధానిస్తూ భక్తులకు మెరుగైన రవాణా, వసతి సౌకర్యాలు కల్పించారు. మంత్రి దుర్గేష్ వివిధ దేశాల్లో పర్యటించి ఏపీ పర్యాటకం గురించి వివరించారు... ఏపీలోని టూరిజం అభివద్ధికి ఉన్న అంశాలను ప్రజెంట్ చేశారు. జర్మనీలో జరిగిన ఐటీబీ బెర్లిన్--2025 సదస్సులో పాల్గొని, వరల్డ్ మీడియా కాన్ఫరెన్స్ ద్వారా ఏపీలోని మడ అడవులు, సుదీర్ఘ సముద్ర తీరం, చారిత్రాత్మక కోటలు, బౌద్ధారామాల విశిష్టతను ప్రపంచానికి వివరించారు. వియత్నాం టూరిజం కాంక్లేవ్, సౌత్ ఏషియా లీడింగ్ ట్రావెల్ ఎగ్జిబిషన్,న్యూఢిల్లీ, ముంబయి, బెంగుళూరు, రాజస్థాన్, చెన్నై తదితర పలు వేదికలపై ఏపీ పర్యాటక విధివిధానాలను మంత్రి చాటి చెప్పారు.

# నీట్ గా లీక్ చేసేశారు...

**జైపూర్ :** ఎంబీబీఎస్, బీడీఎస్ వంటి వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే అర్హత పరీక్ష నీట్ 2026ను రద్దుచేశారు. పరీక్షకు రెండు రోజుల ముందే ప్రశ్నాపత్నం లీక్ కావడంతో కేంద్ర ప్రభుత్వం సూచనలతో ఎన్టీఏ రద్దుచేసిన సంగతి తెలిసిందే. అయితే, తొలుత ఈ పరీక్షా పత్రాన్ని పుణేకు చెందిన అనుమానితుడు నుంచి ఓ విద్యార్థి కొనుగోలు చేశాడు. అతడు రూ.10 లక్షలకు కొని, దానిని రూ.15 లక్షలు తిరిగి అమ్మినట్టు సీబీఐ దర్యాప్తులో వెల్లడయ్యింది.ప్రశ్నాపత్రం లీక్ ఆరోపణలతో యూజీ నీట్ 2026ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ మంగళవారం రద్దుచేసింది. ఈ ప్రభావం 22 లక్షల మంది విద్యార్థులపై పడింది. ఈ కుంభకోణం మహారాష్ట్రలోని నాసిక్‌లో ప్రారంభమైంది. అక్కడ పేపర్ మొదటి డిజిటల్ కాపీ బయటపడింది. నివేదికల ప్రకారం.. పుణేకు చెందిన అనుమానితుడి నుంచి లీక్ అయిన పేపర్‌ను కొనుగోలు చేసి, ఆపై దానిని రూ. 5 లక్షల లాభంతో విక్రయించాడనే ఆరోపణలపై నాసిక్‌కు చెందిన శుభమ్ ఖైర్నార్‌ను సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) అదుపులోకి తీసుకుంది.మహారాష్ట్ర తర్వాత హర్యానాలోని గురుగ్రామ్, రాజస్థాన్‌లోని ప్రధాన కోచింగ్ సెంటర్ జైపూర్, సికార్ అలాగే జమ్మూ కశ్మీర్, బీహార్, కేరళతో సహా అనేక రాష్ట్రాలకు వ్యాపించింది. నాసిక్‌లోని ఇందిరానగర్ ప్రాంతానికి చెందిన 30 ఏళ్ల శుభమ్ ఖైర్నార్ బీఏఎంఎస్ విద్యార్థి. లీకైన నీట్ పర్‌ను పుణేకు చెందిన అనుమానితుడి నుంచి రూ.10 లక్షలకు కొనుగోలు చేసి హర్యానాలోని ఓ వ్యక్తికి? రూ.15 లక్షలకు విక్రయించి రూ.5 లక్షల లాభం పొందినట్లు ఆరోపణలు వచ్చాయి. ఎన్‌క్రిప్టెడ్ మెసేజింగ్ అప్లికేషన్ ద్వారా పేపర్ సర్క్యులేట్ అయిందని నివేదికలు చెబుతున్నాయి.మంగళవారం మధ్యాహ్నం శుభమ్‌ను సీబీఐ అదుపులోకి తీసుకుంది. తనను గుర్తించకుండా జుత్తు కత్తిరించి తన రూపురేఖలను మార్చుకున్నాడని దర్యాప్తు అధికారులు తెలిపారు. అయితే, అధికారుల ముందు అతడి ప్రయత్నాలు ఫలించలేదు. సాంకేతికత సాయంతో అతడిని గుర్తించారు. అతడ్ని అదుపులోకి తీసుకున్న తరువాత... తండ్రి మధుకర్ ఖైర్నార్ తన కొడుకుపై వచ్చిన ఆరోపణలు నిరాధారమైనవని పేర్కొన్నారు. పేపర్ లీక్ రాకెట్‌తో శుభమ్‌కు ఎలాంటి సంబంధం లేదని ఆయన తెలిపారు. కానీ, నిజానిజాలు నిగ్గుతేల్చేందుకు నిష్పక్షపాతంగా, సమగ్రంగా విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.పేపర్ లీక్‌లో పోర్టబుల్ స్కానర్‌లు, క్లిష్టమైన టెలిగ్రామ్ నెట్‌వర్క్, షాడో సర్వర్‌లతో సహా అధునాతన సాంకేతికతలను ఉపయోగించినట్టు నివేదికలు పేర్కొన్నాయి. నివేదికల ప్రకారం, పరీక్షకు దాదాపు 45 గంటల ముందు పేపర్ సర్క్యులేట్ అయ్యింది. కేరళలో చదువుతున్న సికార్ విద్యార్థి హాస్టల్ నడుపుతున్న తన తండ్రికి "గెస్ పేపర్" పీడీఎఫ్ పంపినట్లు ఆరోపణలు రావడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది.పరీక్ష రోజు ఉదయం హాస్టల్‌లో ఉండే విద్యార్థులకు పేపర్ ఇచ్చేందుకు ప్రయత్నించగా.. వారు అప్పటికే సెంటర్లకు వెళ్లిపోయారని సమాచారం. పరీక్ష ముగిసిన తర్వాత, పేపర్‌ను కెమిస్ట్రీ, బయాలజీ లెక్చర్లకు చూపించడంతో 108 కెమిస్ట్రీ ప్రశ్నలకు 45, 204 బయాలజీ ప్రశ్నలకు 90 అసలు పరీక్ష పేపర్‌తో సరిపోలింది. సికార్‌లోని కొన్ని కోచింగ్ కేంద్రాలు గెస్ పేపర్స్ ఉపయోగించి నీట్‌కు సిద్ధం కావాలని కోరినట్లు విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి. కొందరికి పీడీఎఫ్ కాపీలు అందగా, మరికొందరికి లీకైన పేపర్‌కి సంబంధించిన అసలు కాపీలు ఇచ్చినట్లు సమాచారం.ఫిర్యాదు చేయడానికి ఉపాధ్యాయులు ప్రయత్నించినా.. సికర్ పోలీసులు కేసు నమోదు చేయడానికి నిరాకరించారు. దీంతో వారు నేరుగా ఔంకి మెయిల్ పంపడంతో ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎః)కి సమాచారం అందించింది. చివరకు రాజస్థాన్ పోలీసులు రంగంలోకి దిగి, దర్యాప్తు చేపట్టడంతో గుట్టు బయటపడింది.

# టీడీపీ కొత్త ప్రచారం

**ఒంగోలు :** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పరిశీలించిన తర్వాత ఏపీలో అనేక మార్పులు వస్తాయన్న వాదన బలంగా వినిపిస్తోంది. ప్రధానంగా గత ప్రభుత్వాల పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చిన పార్టీలకు మాత్రమే తమిళనాడు అసెంబ్లీలో చోటు దక్కింది. కానీ ఏపీ విషయానికి వచ్చేసరికి గత ప్రభుత్వాలు అమలు చేసిన పథకాలను జగన్ వచ్చిన తర్వాత 2019 -24 మధ్య రద్దు చేశారు. వీటిలో ప్రధానంగా అన్నా క్యాంటీన్, షాదీ ముబారక్ వంటి కీలక పథకాలు ఉన్నాయి. అదే విధంగా ఉన్నత విద్యను అభ్యసించే వారికి విదేశాలకు వెళ్లే సదుపాయాన్ని కూడా దాదాపు తీసేశారు. ఇవన్నీ వైసీపీ ప్రభుత్వానికి తీవ్ర ఇబ్బందులు కలిగించాయి. అదే సమయంలో టిడిపికి అనుకూల ఓటు బ్యాంకు ను పెంచాయి. దీనిని గమనించిన చంద్రబాబు వైసీపీ అమలు చేసిన పథకాలను కొనసాగిస్తామని గత ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. అలాగే వాటిని కొనసాగిస్తున్నారు. ఉదాహరణకు అమ్మఒడి పేరుతో వైసిపి హయంలో అమలు చేసిన పథకాన్ని తల్లికి వందనం పేరుతో మరింత బలంగా ప్రజల్లోకి తీసుకువెళ్లారుఅదే విధంగా రైతు భరోసా పేరుతో వైసిపి అమలు చేసిన పథకాన్ని అన్నదాత సుఖీభవ పేరుతో అమలు చేస్తున్నారు. అదే సమయంలో అన్న క్యాంటీన్లను తిరిగి తెరిచారు. రాష్ట్రవ్యాప్తంగా వీటిని మరింత పెంచాలని కూడా భావిస్తున్నారు. వీటికి తోడు విదేశీ రుణాలు, షాదీ ముబారక్ వంటి పథకాలను కూడా పునరుద్ధరించారు. ఇక ఇప్పుడు వైసీపీ పరిస్థితి ఏంటి అనేది ప్రశ్నార్థకంగా మారుతుంది. టిడిపి అమలు చేస్తున్న పథకాలను కొనసాగిస్తారా అంటే తమ విధానాలు తమకు ఉన్నాయని ఇటీవల బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు. దీన్ని బట్టి టిడిపి అమలు చేస్తున్న పథకాలు వైసీపీ వస్తే తీసేసే ప్రమాదం ఉందన్నది స్పష్టమవుతుంది. ఇది ఎన్నికల సమయంలో స్పష్టంగా ఆ పార్టీకి ఇబ్బందికర పరిణామాలు సృష్టించడం ఖాయం అవుతుంది. వీటిని టార్గెట్గా చేసుకుని టిడిపి ఇప్పుడు ప్రచారం చేయాలని నిర్ణయించుకుంది. ప్రస్తుతం అమలవుతున్న పథకాలను వచ్చే ఎన్నికల్లో వైసీపీ గెలిస్తే పూర్తిగా రద్దు చేస్తుందని ప్రధానంగా మహిళలకు ఉచితంగా



అమల్లోచేస్తున్న బస్సు ప్రయాణాలు రద్దవుతాయని చెప్పనుంది. అదేవిధంగా సూపర్ సిక్స్ పథకాలను కూడా రద్దు చేస్తారని ప్రచారం చేయాలని టిడిపి నిర్ణయించింది. తద్వారా వైసిపిని అడ్డుకునేందుకు సాధ్యమైనన్ని వ్యూహాలను అమలు చేయాలని టిడిపి నాయకత్వం ఒక నిర్ణయానికి వచ్చింది. మహానాడు వేదికగా దీనికి సంబంధించి ప్రకటన చేయనున్నారు. ఎలా చూసుకున్నప్పటికీ ప్రజల్లో విస్తృతంగా ఉన్న కొన్ని పథకాల విషయంలో వైసిపి మారకపోతే కష్టం అనే భావన వినిపిస్తోంది.

పెమ్మసాని ప్లాన్ తో గుంటూరు...

గుంటూరు నగర అభివృద్ధిని పరుగులు పెట్టించే దిశగా మరో అడుగు పడింది. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న పట్టాభిపురం రైతు బజార్ నూతన హైటెక్ భవన నిర్మాణానికి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవిలతో కలిసి ఘనంగా భూమి పూజ చేశారు. నిత్యం వేలాది మందితో కిటకిటలాడే ఈ మార్కెట్‌ను కార్పొరేట్ స్థాయి వసతులతో ఆధునీకరించేందుకు ఈ మెగా ప్రాజెక్టును చేపట్టారు.వినియోగదారులకు, వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దాదాపు రూ. 6 కోట్ల భారీ వ్యయంతో, సుమారు 11,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ నూతన రైతు బజార్‌ను నిర్మించనున్నారు. అత్యంత ఆధునిక సాంకేతికతతో గ్రౌండ్ ఫ్లోర్ తో పాటు రెండు అంతస్తుల భవనంగా ఇది రూపుదిద్దుకోనుంది. ఎండ, వానల నుండి రక్షణ కల్పిస్తూ పూర్తి హైజీనిక్ వాతావరణంలో కూరగాయలు కొనుగోలు చేసేలా ఈ ప్లాన్ డిజైన్ చేశారు. ఈ నూతన మల్టీ-లెవెల్ భవనంలో మొత్తం 100 అత్యాధునిక షాపులను ఏర్పాటు చేస్తున్నారు.సామాజిక, ఆర్థిక సమతుల్యతను పాటిస్తూ ఈ షాపుల కేటాయింపులో స్పష్టమైన ప్రణాళికను ప్రకటించారు. 60 షాపులను, నేరుగా గ్రామాల నుండి వచ్చే అసలైన రైతులకు కేటాయిస్తారు. 30 షాపులను స్వయం సహాయక బృందాలకు చెందిన డ్వాక్రా ( మహిళా వ్యాపారులకు కేటాయిస్తారు. మిగిలిన షాపులను ఇతర నిత్యావసర వస్తువుల విక్రయదారులకు కేటాయించనున్నారు. కేవలం షాపులే కాకుండా, కస్టమర్ల సౌకర్యార్థం ఈ భవనంలో అధునిక పార్కింగ్ సౌకర్యం, స్వచ్ఛమైన తాగునీరు, అత్యాధునిక టాయిలెట్స్ మరియు హైజీన్ వసతులను కల్పిస్తున్నారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. "గత పాలకుల తీవ్ర నిర్లక్ష్యం వల్లే ఈ భవన నిర్మాణం ఇన్నాళ్లూ జాప్యం అయ్యింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా రైతులకు, వినియోగదారులకు ఒకే చోట మేలు చేయడమే మా లక్ష్యం" అని స్పష్టం చేశారు. అంతేకాకుండా, కేవలం 9 నెలల రికార్డు కాలంలోనే ఈ భవన నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.

## 'నిర్మాణ దశలోనే అమరావతి అందరి దృష్టిని ఆకర్షిస్తోంది'

-మొదటిపేజీ తరువాయి

లఅమరావతి వేదికగా సాకారం అవుతున్న కొన్ని స్ఫూర్తిదాయక గాథలను మంత్రి ఎక్స్ వేదికగా పంచుకున్నారు. గుంటూరుకు చెందిన పల్లవి కాయల ఒక సామాన్య రిక్షా కార్మికుడి కుమార్తె అని గుర్తు చేశారు. పదో తరగతిలో 600కి 600 మార్కులు సాధించిన ఆమె, ప్రస్తుతం ట్రిపుల్ ఐటీ (ఐఐఐటీ)లో శిక్షణ పొందిన ప్రతిభావంతమైన ఇంజనీర్ అని వివరించారు. అలాగే, క్వాంటం ఆపరేషన్స్‌పై పనిచేసేందుకు గోపాల్ జోషి ముంబై నగరాన్ని వదిలి ఇక్కడికి మారారన్నారు. దేశంలోని ప్రముఖ పరిశోధనా సంస్థలలో కొన్నేళ్లపాటు రీసెర్చ్ చేసిన నాగ లక్ష్మయ్య ఇప్పుడు అమరావతిలోనే అధునాతన రేడియో ఫ్రీక్వెన్సీ వ్యవస్థలను నిర్మిస్తున్నారని మంత్రి లోకేశ్ వివరించారు.

యువత కృషి అభినందనీయం : వీరంతా కేవలం మీడియాలో కనిపించేపేర్లు మాత్రమే కాకుండా, ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్‌ను నమ్మి, భవిష్యత్తు తరాల కోసం ఇక్కడే శ్రమిస్తున్న అసాధారణ మేధావులని లోకేశ్ కొనియాడారు. అమరావతిలో భారతదేశ క్వాంటం భవిష్యత్తును నిర్మించడంలో భాగస్వాములు అవుతున్న ఈ యువ భారతీయుల కృషి నిజంగా అభినందనీయమని మంత్రి లోకేశ్ ఈ సందర్భంగా వారిని ప్రశంసించారు. భారతదేశంలోనే అత్యంత వేగంగా ఎదుగుతున్న డీప్-టెక్ హబ్‌కు అమరావతి క్వాంటం వ్యాలీ ఒక గొప్ప స్ఫూర్తిగా నిలుస్తుందని నారా లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు.

క్వాంటమ్ విప్లవం దిశగా ఏపీ: మరోవైపు భారతదేశం క్వాంటమ్ విప్లవానికి నాయకత్వం వహించే దిశగా ఆంధ్రప్రదేశ్ అడుగులు వేస్తోంది. క్వాంటం వ్యాలీకి ప్రభుత్వం 50 ఎకరాలు కేటాయించింది. భారతదేశపు మొదటి 133 క్యూబిట్ క్వాంటమ్ కంప్యూటర్‌ను అమరావతికి తీసుకురావటంలో ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టి సంస్థలు కీలకంగా వ్యవహరించాయి. క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్స్, క్వాంటమ్ సెన్సార్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, డిఫెన్స్, హెల్త్‌కేర్, ఫైనాన్స్ వంటి కీలక రంగాల్లో పరిశోధన చేయనున్నారు. ఆగస్టు క్వాంటం భవనానికి శంకుస్థాపనతో దేశ భవిష్యత్ సాంకేతికతకు అమరావతిలో పునాది వేశామని మంత్రి లోకేశ్ అన్నారు. హైదరాబాద్‌ను ఐటీ రంగంలో ప్రపంచ పటంలో నిలబెట్టిన విజనరీ చంద్రబాబు ఇప్పుడు అమరావతిని తదుపరి సాంకేతికత కేంద్రంగా తీర్చిదిద్దుతున్నారని చెప్పారు. వినూత్న ఆవిష్కరణల కేంద్రంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేందుకు క్వాంటం కంప్యూటింగ్ ఎంతో కీలకం కానుందని అభిప్రాయపడ్డారు. ఇప్పటికే 50 వేల మందికి పైగా యువత క్వాంటం కంప్యూటింగ్ శిక్షణ పొందారని వివరించారు. మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాల కేంద్రంగా అమరావతి క్వాంటం కేంద్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

## ప్రపంచ టెలీకమ్యూనికేషన్ దేశాల భవిష్యత్తుకు కీలకం

-మొదటిపేజీ తరువాయి

లస్థాయి క్వాంటం పర్యావరణ వ్యవస్థను నిర్మించే దిశగా మరో ముఖ్యమైన అడుగు వేస్తోందని వెల్లడించారు. భారత ప్రభుత్వ టెలికమ్యూనికేషన్స్ విభాగానికి చెందిన జ-ఊూ, అమరావతి క్వాంటం వ్యాలీ భాగస్వామ్యంతో అమరావతిలోని ఎస్ఆర్ఎమ్ యూనివర్సిటీ, కమ్యూనికేషన్స్, సైబర్ స్పేస్ కోసం దేశంలోనే మొట్టమొదటిదని సీఎం చంద్రబాబు తెలిపారు. అలాగే క్వాంటం-సెక్యూర్ కమ్యూనికేషన్స్ టెస్ట్ బెడ్?ను ఏర్పాటు చేయనుందని పేర్కొన్నారు. ఈ సదుపాయం క్వాంటం కమ్యూనికేషన్ హార్డ్‌వేర్, ఫోటోనిక్ ఒ ఆప్టికల్ సిస్టమ్స్, ఎన్‌క్రిప్షన్ టెక్నాలజీస్, సురక్షిత నెట్‌వర్క్ మౌలిక సదుపాయాలు, నెక్స్ట్ జనరేషన్ సైబర్ డిఫెన్స్ సొల్యూషన్స్‌పై పరిశోధనలు, పరీక్షలకు ఎంతగానో తోడ్పడుతుందని వ్యాఖ్యానించారు. అద్భుతమైన అవకాశాలను సృష్టిస్తుంది : ఈ చొరవ 'మేక్ ఇన్ ఇండియా' సాంకేతికతలకు, సురక్షితమైన డిజిటల్ మౌలిక సదుపాయాలకు మనమిచ్చే నిబద్ధతను మరింత బలోపేతం చేస్తుందని చంద్రబాబు స్పష్టం చేశారు. అమరావతిని ఫ్రాంటియర్ టెక్నాలజీస్, అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్, డీప్-టెక్ ఆవిష్కరణలకు ఒక ప్రముఖ హబ్‌గా నిలుపుతుందని తెలిపారు. అన్నింటికంటే ముఖ్యంగా, భవిష్యత్తును శాసించే సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాల నిర్మాణంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విద్యార్థులు, పరిశోధకులు, స్టార్టప్‌లు, యువ ఆవిష్కర్తలు భాగస్వాములు కావడానికి ఇది అద్భుతమైన అవకాశాలను సృష్టిస్తుందని అన్నారు. ఈ కీలకమైన చొరవతో ముడిపడి ఉన్న అన్ని సంస్థలకు, శాస్త్రవేత్తలకు, పరిశోధకులకు, అధ్యాపకులకు, ఆవిష్కర్తలకు, విద్యార్థులకు సీఎం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

ముఖ్య ఉద్దేశ్యం : పూర్వం దూర ప్రాంతాల్లో నివసించే వారికి సమాచారాన్ని చేరవేయడం ఎంతో ప్రయాసతో కూడుకుని ఉండేది. అయితే కొన్ని దశాబ్దాలుగా సమాచార మార్పిడిలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయి. మొబైల్, ఇంటర్నెట్ వాడకం బాగా పెరిగింది. ఎక్కడి నుంచి ఎక్కడికైనా సమాచారాన్ని పంపడం, స్వీకరించడం, పంచుకోవడం సర్వసాధారణమైంది. దీని వల్ల సమయం, డబ్బు ఆదా అయ్యాయి.

దేశాలు ప్రగతి పథంలో పయనించడంలోనూ సమాచార వ్యవస్థలు తోడ్పాటు అందిస్తున్నాయి. ఇంటర్నెట్, ఇతర సమాచార సాధనాల ఉపయోగాన్ని ప్రపంచానికి తెలియజేయాలనే లక్ష్యంతో ఏటా మే 17న ప్రపంచ టెలికమ్యూనికేషన్ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. దీన్నే 'వరల్డ్ టెలికమ్యూనికేషన్ అండ్ ఇన్ఫర్మేషన్ సొసైటీ డే' అని కూడా అంటారు. టెలికమ్యూనికేషన్, సమాచార వ్యవస్థలు ఆర్థిక, సామాజిక వ్యవస్థలకు అందించే ప్రయోజనాలను ప్రజలకు తెలియజేయడం ఈరోజు ముఖ్య ఉద్దేశం.

## 'ఆంధ్రా ప్యారిస్'పై ప్రభుత్వం ఫోకస్

తెనాలి అనగానే ఆంధ్రా ప్యారిస్ మాటే గుర్తుకువస్తుంది. ఎటుచూసినా జలసవ్వళ్లు, ఆహ్లాదపరిచే పచ్చదనంతో ఆకట్టుకుంటుంది. అయితే గత వైఎస్సార్సీపీ హయాంలో పూర్తిగా కాలువల నిర్వహణ గాలికి వదిలేశారు. కానీ కూటమి ప్రభుత్వం తెనాలిని పర్యాటకంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కాలువల రూపురేఖలు మారుస్తోంది.

చారిత్రక, సాంస్కృతిక, సాహిత్య వారసత్వానికి ప్రసిద్ధి చెందిన తెనాలికి గుంటూరు జిల్లాలోనే కాదు రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు ఉంది. తెనాలికి ఆంధ్రా ప్యారిస్ అనే పేరు రావడానికి కారణం అక్కడి మాదిరిగా 3 పంట కాలువలు పట్టణంలో పారుతుండడమే. దాదాపు 2 కిలోమీటర్ల మేర ఈ కాలువలు తెనాలిలో ప్రవహిస్తున్నాయి. తెనాలిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం ద్వారా పర్యాటకుల్ని ఆకర్షించాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. అందులో భాగంగానే పట్టణంలో ప్రవహించే మూడు కాలువల అభివృద్ధిపై దృష్టి సారించారు.

పరిశీలించిన మంత్రి నాదెండ్ల: ప్రధానంగా పట్టణంలో నిజాంపట్నం కాలువ, తూర్పు కాలువ, పశ్చిమ కాలువల మధ్యగా వెళ్లే నాలుగు వరసల ప్రధాన రహదారి మార్గంలో కెనాల్ లైట్స్ ఏర్పాటు చేస్తున్నారు. స్థానిక వీఎస్ఆర్ కళాశాల నుంచి వైకుంఠపురం వరకు ఇప్పటికే కెనాల్ లైట్స్ అందుబాటులోకి వచ్చాయి. రాత్రివేళల్లో విద్యుత్ కాంతులతో మెరిసిపోతున్న తెనాలి కెనాల్స్ నగర సౌందర్యాన్ని మరింత రెట్టింపు చేశాయి. వీటిని తాజాగా మంత్రి నాదెండ్ల మనోహర్ పరిశీలించారు.

వైఎస్సార్సీపీ పాలనలో గాడి తప్పిన పర్యాటక శోభ: కాలువలను గత పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో పర్యాటక శోభ గాడి తప్పింది. కూటమి ప్రభుత్వం వచ్చాక కాలువల్లో టన్నుల కొద్దీ వ్యర్థాలు తొలగించారు. మురుగునీరు కాలువల్లోకి రాకుండా కట్టడి చేయాలని పురపాలక సంఘాన్ని ఆదేశించారు. ప్రధానమైన నిజాంపట్నం కాలువలో బోట్ షికారు అందుబాటులోకి తీసుకురావాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది.

మంత్రి మనోహర్ ఆదేశాల మేరకు జలవనరులశాఖ అధికారులు, పర్యాటక శాఖ సిబ్బంది క్షేత్ర స్థాయిలో పరిశీలించి గతంలోనే నమూనా డ్రైవ్ నిర్వహించారు. తెనాలి బండ్‌ల సుందరీకరణ ప్రజలు బోటు ఎక్కే, దిగే ప్రాంతాల గుర్తింపు, ఆయా చోట్ల వివిధ స్టాల్స్ ఏర్పాటుపై కసరత్తులు చేశారు. మరోవైపు కాలువలపై నుంచి అటూ ఇటూ రాకపోకలకు ఆకాశ నడక వంతెన నిర్మాణం చేపట్టాలనే గత ప్రతిపాదనను తిరిగి ఆచరణలో పెట్టాలని స్థానికులు కోరుతున్నారు. "తెనాలికి ఆంధ్రా పారిస్ అనే పేరు ఉంది. ప్రధానంగా మూడు కాలువలుగా ఉండి పారిస్?గా ఎలా పేరొచ్చిందో అదే విధంగా ఈ కాలువలను, రోడ్లను మంత్రి నాదెండ్ల మనోహర్ మరింత అభివృద్ధి చేస్తుండటం ఎంతో అభినందనీయం. ప్యారిస్‌లో మాదిరి తెనాలిలోనూ మూడు కాలువలు ప్రవాహం ఉండటంతో బోటింగ్ పెడతామని మంత్రి మనోహర్ గతంలో చెప్పారు. ప్రస్తుతం మంత్రి అదే పనిలో ఉన్నారు. త్వరితగతిన ఈ ప్రాంతంలో బోటింగ్ సైతం ఏర్పాటు చేసినట్లయితే పర్యాటక కేంద్రంగా తెనాలికి మంచి పేరు వస్తుంది. ఇక్కడ పంట కాలువల్లో పుష్కలంగా నీరు ఉండటం మూలంగా పంటలు పుష్కలంగా పండుతాయి. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం సైతం మంత్రి నాదెండ్ల ఆధ్వర్యంలో తెనాలిని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తోంది. మంత్రి మనోహర్ ఆదేశాల మేరకు జలవనరులశాఖ అధికారులు, పర్యాటక శాఖ సిబ్బంది క్షేత్ర స్థాయిలో పరిశీలించి గతంలోనే నమూనా డ్రైవ్ నిర్వహించారు. తెనాలి బండ్‌ల సుందరీకరణ ప్రజలు బోటు ఎక్కే, దిగే ప్రాంతాల గుర్తింపు, ఆయా చోట్ల వివిధ స్టాల్స్ ఏర్పాటుపై కసరత్తులు చేశారు. మరోవైపు కాలువలపై నుంచి అటూ ఇటూ రాకపోకలకు ఆకాశ నడక వంతెన నిర్మాణం చేపట్టాలనే గత ప్రతిపాదనను తిరిగి ఆచరణలో పెట్టాలని స్థానికులు కోరుతున్నారు. "తెనాలికి ఆంధ్రా పారిస్ అనే పేరు ఉంది. ప్రధానంగా మూడు కాలువలుగా ఉండి పారిస్?గా ఎలా పేరొచ్చిందో అదే విధంగా ఈ కాలువలను, రోడ్లను మంత్రి నాదెండ్ల మనోహర్ మరింత అభివృద్ధి చేస్తుండటం ఎంతో అభినందనీయం. ప్యారిస్‌లో మాదిరి తెనాలిలోనూ మూడు కాలువలు ప్రవాహం ఉండటంతో బోటింగ్ పెడతామని మంత్రి మనోహర్ గతంలో చెప్పారు. ప్రస్తుతం మంత్రి అదే పనిలో ఉన్నారు. త్వరితగతిన ఈ ప్రాంతంలో బోటింగ్ సైతం ఏర్పాటు చేసినట్లయితే పర్యాటక కేంద్రంగా తెనాలికి మంచి పేరు వస్తుంది. ఇక్కడ పంట కాలువల్లో పుష్కలంగా నీరు ఉండటం మూలంగా పంటలు పుష్కలంగా పండుతాయి. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం సైతం మంత్రి నాదెండ్ల ఆధ్వర్యంలో తెనాలిని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తోంది.

# స్నేహిత అమృత హస్తం సేవాసమితికి రూ.25 వేల విరాళం

**పులివెందుల కదిలించే వార్త మే 17**

పులివెందుల పట్టణానికి చెందిన దివంగత సగిలి బసిరెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు సేవా కార్యక్రమాలకు అండగా నిలిచారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో నిర్మించబడుతున్న నూతన భవన సముదాయం నిర్మాణానికి ఆయన జ్ఞాపకార్థంగా రూ.25 వేల విరాళాన్ని అందజేశారు.ఆదివారం వారి స్వగృహంలో జరిగిన కార్యక్రమంలో రోడ్లు ఁ భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల అధ్యాపకురాలు అనిత, శశిధర రెడ్డి, శిరీష చేతుల మీదుగా ఈ మొత్తాన్ని సేవాసమితి అధ్యక్షులు రాజుకు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్నేహిత అమృత హస్తం సేవాసమితి విద్య, వైద్య, సామాజిక రంగాల్లో నిరంతరం ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఉచిత కోచింగ్, పేదలకు వైద్య సేవలు, నేత్ర సేకరణ కార్యక్రమాలు, యువతకు స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు నిర్మిస్తున్న నూతన భవన సముదాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. తమ తండ్రి సగిలి బసిరెడ్డి సేవాభావాన్ని స్మరించుకుంటూ ఈ విరాళాన్ని అందజేయడం ఆనందంగా ఉందన్నారు.సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ, సంస్థ సేవలను గుర్తించి సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో సేవా కార్యక్రమాల విస్తరణకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని పేర్కొన్నారు. దాతల సహకారంతో నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు మరింత సేవలు అందించే దిశగా కృషి చేస్తున్నట్లు



తెలిపారు.ఈ కార్యక్రమంలో బసిరెడ్డి మనవళ్లు యశ్వంత్ రెడ్డి, కౌశిక్ రెడ్డి, మనవరాలు తన్వి, సేవాసమితి సభ్యులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో ఆరోగ్యం సేవతో పరిశుభ్రత

**- సన్ రైజ్ సేవలు అభినందనీయం**



**పులివెందుల కదిలించే వార్త మే 17**

పులివెందుల పట్టణ పరిధిలోని జూనియర్ కాలేజీ క్రీడా మైదానంలో సన్ రైజ్ గ్రూప్ సభ్యులు కలసి యోగ తో ఆరోగ్యం సేవతో పరిశుభ్రత అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ఆదివారం క్రీడ మైదానంలోయువతకు, ప్రజలకు ఆదర్శంగా నిలుస్తూ (తుగుట్ల మధు) సారథ్యంలో సన్‌రైజ్ యోగా గ్రూప్ ఒక గొప్ప అడుగు వేసింది. మైదానాన్ని క్లీన్ చేసి, 20 బస్తాల ప్లాస్టిక్‌ను మున్సిపల్



వాహనానికి అప్పగించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ దూరం చేయకపోతే రేపు ఆరోగ్యకరమైన జీవితం దూరమవుతుందని, యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందుతుంది. అదేవిధంగా వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రత ద్వారా వ్యాధులు దూరమై, సమాజానికి చేసే సేవతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు.ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం ద్వారా పర్యావరణాన్ని, మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయం గా సహజమైన వస్తువులను వాడటం అలవాటు చేసుకోవాలని సూచిస్తూ ,ఈ మహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన తగుట్ల మధుసూదన్ రెడ్డికి యోగ గ్రూప్ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగ గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి గారూ!బిడ్డల్ని కనడం సరే!మరి సాకేదెవరు

**- మీకేమో ఒక బిడ్డ!మీ కుమారునికేమో ఒక బిడ్డ! ప్రజలకేమో ముగ్గురు,నలుగురు బిడ్డలా!**

**- ముఖ్యమంత్రి ఆలోచన సరి అయినది కాదు. పునరాలోచించాలి.**

**- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.**



**వేంపల్లె కదిలించే వార్త మే 17**

ఎక్కువ మంది పిల్లల్ని కనండి. మూడవ బిడ్డ పుడితే రు 30,000 లు,నాలుగో బిడ్డ పుడితే 40,000 లు అని ముఖ్యమంత్రి చంద్రబాబు వేలం పాట పాడడం గర్హ నీయం,శోచనీయమని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. ఆదివారం వేంపల్లె లో తులసి రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రపంచంలో 242 దేశాలు ఉన్నాయని,ప్రపంచ జనాభా 809 కోట్లని అన్నారు. ఇందులో భారతదేశం జనాభా 147 కోట్లని,మొదటి స్థానంలో ఉందని అన్నారు. చైనా జనాభా 142 కోట్లని,రెండవ స్థానంలో ఉందని,అమెరికా జనాభా 34 కోట్లని, మూడవ స్థానంలో ఉందని అన్నారు. ప్రపంచ జనాభాలో భారతదేశ జనాభా 18% కాగా, ప్రపంచ భూ విస్తీర్ణంలో భారత దేశపు విస్తీర్ణత 2.4% మాత్రమే అని వివరించారు. ఒక చదరపు కిలోమీటరు భూ విస్తీర్ణంలో ఉండే జనాభాను జనసాంద్రత అంటారు. ప్రపంచ సగటు జనసాంద్రత 55 కాగా, భారతదేశపు జనసాంద్రత 488, చైనా జన సాంద్రత 151, అమెరికా జనసాంద్రత 38, రష్యా జనసాంద్రత 9 అన్నారు.ఉన్న జనాభా కే,ప్రత్యేకించి యువతకు ఉద్యోగాలు లేక ఉపాధి లేక మద్యానికి,డ్రగ్స్ కు,గంజాయికి,జూదానికి బానిసలై సంఘ వ్యతిరేక శక్తులుగా తయారవుతున్నారు . ఈ నేపథ్యంలో ఎక్కువ మంది పిల్లల్ని కనడం అవసరమా అని తులసిరెడ్డి ప్రశ్నించారు. ప్రపంచవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా, స్థానిక ,స్థానికేతర అంశం రోజురోజుకు ఎక్కువవుతోంది.ఈ నేపథ్యంలో ప్రవాస భారతీయులు భారతదేశానికి, ప్రవాసాంధులు ఆంధ్రప్రదేశ్ కు తిరిగివచ్చే పరిస్థితి ఉంది.ఈ నేపథ్యంలో ఉన్నవాళ్ళకే ఉపాధి లేకుండా ఉంటే ప్రవాస భారతీయులకు,ప్రవాస ఆంధ్రులకు ఉపాధి ఎక్కడ లభిస్తుందని తులసిరెడ్డి ప్రశ్నించారు. దేశంలో,రాష్ట్రంలో నిరుద్యోగం విలయ తాండవం చేస్తోంది. ధరలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఇప్పటికే ప్రపంచ దేశాలలో భారతదేశం తలసరి ఆదాయంలో 144వ స్థానంలో, ఆకలి సూచికలో 101 వ స్థానంలో, మానవ అభివృద్ధి సూచికలో 130 వ స్థానంలో, సంతోష సూచికలో 144 స్థానంలో ఉంది. ఫిన్లాండ్ లో సంతానోత్పత్తి రేటు (టోటల్ ఫెర్టిలిటీ రేటు) 1.25 కాగా ఆ దేశము మానవాభివృద్ధి సూచికలో రెండవ స్థానంలో, సంతోష సూచికలో ఒకటవ స్థానంలో ఉంది.అదే సమయంలో సంతానోత్పత్తి రేటు( టోటల్ ఫెర్టిలిటీ రేటు) ఆఫ్ఘనిస్తాన్ లో 4.84 ఉండగా ఆ దేశము మానవాభివృద్ధి సూచికలో 180వ స్థానంలో, సంతోష సూచికలో 143 వ స్థానంలో ఉండడం గమనార్హం.ప్రస్తుతం భారతదేశంలో సంతానోత్పత్తి రేటు (టోటల్ ఫెర్టిలిటీ రేటు )1.94 కాగా మానవాభివృద్ధి సూచికలో 130 వ స్థానంలో,సంతోష సూచికలో 144 వ స్థానంలో ఉన్నాం. పులిని చూచి నక్క వాత పెట్టుకున్నట్లు జపాన్, దక్షిణ కొరియా దేశాలతో పోల్చుకొని చంద్రబాబు మాట్లాడడం సమంజసం కాదని తులసి రెడ్డి అన్నారు. జపాన్ ఇప్పటికే అభివృద్ధి చెందిన దేశం, తలసరి ఆదాయంలో ప్రపంచంలో 39వ స్థానంలో ఉంది.జనాభా 12 కోట్లు మాత్రమే. జనసాంద్రత చదరపు కిలోమీటర్లకు 340. ఆ దేశంతో మన దేశాన్ని పోల్చుకోవడం అవివేకం. ఇప్పటివరకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలకే దిక్కులేదు.సూపర్ సిక్స్ హామీలలో ప్రధానమైన నిరుద్యోగ భృతి,ఆడబిడ్డ నిధి,బీసీ, ఎస్సీ ఎస్టీ, ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే పెన్షన్ హామీలు అమలు కావడం లేదు. అమ్మకు అన్నం పెట్టని ప్రబుద్ధుడు పిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తా అన్నట్లుంది ప్రభుత్వ వాలకం. గుర్రపు నాడా దొరికిందని గుర్రాన్ని కొని గుగ్గుళ్ళు పెట్టలేక అవస్థపడినట్లు ఉందన్న సామెత గుర్తుకు వస్తోంది. ఎక్కువ మంది పిల్లల్ని కనాలి అన్న ఆలోచన కచ్చితంగా తిరోగమన ఆలోచన. ముఖ్యమంత్రి కేమో ఒక బిడ్డ, ముఖ్యమంత్రి కుమారునికేమో ఒక బిడ్డ,కానీ ప్రజలేమో ముగ్గురిని నలుగురిని, ఇంకా ఎక్కువ మందిని కనండి అని పిలుపు ఇవ్వడం విడ్డూరం. ముఖ్యమంత్రి పునరాలోచించాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# గొంతులు కోసి గొడ్డలితో నరికిన చరిత్ర వైకాపా నాయకులదే

**- అక్రమ కేసులతో రౌడీ షీటర్ కి- గొంతులు కోసి గొడ్డలితో నరికిన రౌడీ షీటర్ కి చాలా తేడా ఉంది**

**- అక్రమ ఆదాయాలతో అనవసర ఆర్భాటాలు వైకాపా నాయకులదే**

**- తెదేపా నాయకులు షేక్ ఖాసిం వెంకటేశ్వర్రెడ్డి**

**పులివెందుల కదిలించే వార్త మే 17**

అక్రమ కేసులతో ప్రజల తరఫున పోరాడి రౌడీ షీటర్ అయినవారికి మరియు గొంతులు కోసి రౌడీషీటర్ గా ఎదిగిన వారికి చాలా తేడాలు ఉన్నాయని, మట్కా లాంటి అక్రమ ఆదాయాలతో ప్రచార ఆర్భాటాలు నిర్వహించడం వైకాపా నాయకులకే చెల్లుతుందని తెదేపా నాయకులు షేక్ ఖాసిం మరియు వెంకటేశ్వర్రెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం పులివెందులలోని తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో వారు మాట్లాడుతూ పులివెందుల వైసీపీ నాయకుల ప్రెస్ మీట్ చూసి పులివెందుల ప్రజలు నవ్వకూడని దానితో నవ్వుతున్నారని మా నాయకుడు అక్కులుగారి విజయ్ కుమార్ రెడ్డిని విమర్శించే అర్హత మీకు లేదని,మా నాయకుడు మీరు పెట్టిన అక్రమ కేసులను ఆధారముగా తీసుకుని రాజకీయ రౌడీ షీటర్ మాత్రమే అని, ఎవడు పుట్టిన వెంటనే సంపన్నులు కారు వారి కష్టాన్ని బట్టి అవుతారని ఎందుకంటే మీ నాయకుల చుట్టూ ఉండే గొంతులు కోసే రౌడీ షీటర్ లు మా పార్టీలో లేరని, కాపు కసి నమ్మించి హత్యలు చేసే వారు మా పార్టీలో లేరన్నది గుర్తుంచుకోవాలని, వ్యవసాయం మరియు మైనింగ్ చేస్తున్న వారిని వైయస్ భాస్కర్ రెడ్డి మరియు మనోహర్ రెడ్డిలు బెదిరించి అక్రమ షేర్లను పెట్టుకుని ఇన్ని కోట్ల రూపాయలు దోచుకున్నది వాస్తవం కాదా .ఇంత బారి ఎత్తున భవనాలు జిల్లా స్థాయిలో రాజకీయాలు ఎలా చేయగలిగారు ఆ కిటుకు మీరు చెప్తే మేము కూడా మాకు విలాసవంతమైన భవనాలు ఎలా వచ్చాయో తెలియజేస్తామని,మా నాయకుని పుట్టిన రోజు సందర్భంగా చిన్న పిల్లలు మద్యం మత్తులో చిందులు వేశారు అన్నారుగా వచ్చిన వారు అంతా 18 సంవత్సరములు పైన బడిన వారే. వారు అభిమానంతో వచ్చారు అని గుర్తుకు పెట్టుకోవాలి. మీ నాయకుల లాగా చిన్న పిల్లల గొంతులు కోసి తలలను బ్రిడ్జిల కింద వేయలేదు. మీ నాయకుల రాజకీయ జీవితాల కోసం సొంత చిన్నాన్న ను బాత్రూమ్ లో అతి కిరాతకంగా గొడ్డలితో చంపిన చరిత్ర మీదేనని, రెండు వాహనాలు మరియు ఆస్తుల గురించి మాట్లాడుతున్న వారికి మా నాయకుని ఆస్తికి ఉన్నది ఉన్నట్లుగా మున్సిపల్ టాక్స్ కడుతూ రెండు వాహనాలకు రోడ్ టాక్స్ కడుతూ నికార్సుగా తిరుగుతున్నారు, మీలాగ మీనాయకుల లాగా పులివెందుల మున్సిపాలిటీలోని నగిరిగుట్ట యందు కొన్ని సంవత్సరాల క్రితం ఎం గంగమ్మ అనే మహిళకు 45 అడుగుల స్థలం ఉండేది .అందులో కొద్ది స్థలం లో చిన్న కొట్టం ఉండేది. కొట్టం డోర్ నెంబర్ 1-5-679. తర్వాత మొన్నటి వరుకు ఉన్న కౌన్సిలర్ ఆ కొట్టం స్థలం కొని 45ఐ45అడుగులు ఉన్న ఇంటికి ఇప్పటికి ఇంటి పన్ను 54 రూపాయలు కొట్టం కింద కడుతున్నాడని,మునిసిపల్ సిబ్బంది ని మోసం చేసి మరియు సచివాలయం సిబ్బంది ని మోసం చేసి తిరుగుతున్నది మీరేనని దీనిపై మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలి. ఇదేకాక ఇంటి మీద ఒక్క రూమ్ ఎక్కువ ఉన్న కూడా పన్ను రాస్తున్న అధికారులు ఒక వఝ కాన్సిలర్ ఇలా తక్కువ కడుతుంటే ప్రజలు దేనితో నవ్వుతున్నారో తెలుసుకొని మా నాయకుని గురించి మాట్లాడండి.అలాగే పులివెందుల నగిరిగుట్ట నందు బొలోరో వెహికల్ తోలుతూ ఇప్పటికీ దొంగ సర్టిఫికెట్ పుట్టించుకుని గత ఐదు సంవత్సరముల నుంచి వికలాంగుల పింఛన్ తీసుకుంటున్న ఎక్స్ కౌన్సిలర్



పద్మనాభరెడ్డి కొడుకు గురించి ఇదెక్కడి న్యాయం అంటున్న ప్రజలు మీలాగా ప్రభుత్వానికి కట్టవలసిన టాక్స్ లు ఎగరకొట్టి ఇంకా ప్రభుత్వ అధికారులు మరియు ప్రభుత్వాన్ని మోసం చేస్తూ మా నాయకుడు బ్రతకలేదు.ఇకపోతే జూదాల గురించి మీరు మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్లే ఎందుకంటే గత ప్రభుత్వంలో మరియు ఎ ప్రభుత్వం ఉన్న మట్కా ఆడిస్తున్న వ్యక్తులతో మీ నాయకుడు వస్తే ఆ మట్కా డబ్బుతో ఫ్లెక్సీ లు వేయలేద. మీ నాయకుల ఇంట్లో జూదాలు ఆడలేద మీ ఇంటి దైవం మీద ప్రమాణం చేయండి. భూకబ్జా ల గురించి మాట్లాడారు పులివెందుల లో భూకబ్జాలు చేసిన నాయకులు బంజరు భూములను అక్రమంగా అధికారులను భయభ్రాంతులు గురిచేసి మల్లెల గుట్టలో ఎంత కబ్జా చేసారో లింగాల మండలం దొండ్లవాగు లో ఎంత చేసారో మరియు మార్కెట్ యార్డ్ పక్కన ఎంత చేసారు అని వివరములు ప్రజలకు తెలుసు అయినప్పటికీ అందరికి తెలిసేలా ఆధారాలతో త్వరలో మీ ముందుకు వస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో షేక్ కాశీం వల్లి జిల్లా ముస్లిం మైనారిటీ అధికార ప్రతినిధి,దుంప వెంకటేశ్వర రెడ్డి టీడీపీ యువ నాయకులు,షామీర్ భాషా,సాతుపాటి రఘు పార్లమెంట్ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు

# కరుణించి కాపాడమ్మా ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అంకాలమ్మ తల్లి



పులివెందుల కదిలించే వార్త అర్బన్ మే 17

పులివెందల పట్టణం పార్నపల్లి రోడ్డు సమీపంలో నడిబొడ్డున కొలువై ఉన్న అంకాలమ్మ తల్లికి ఆదివారం పర్వదినాన ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఉదయాస్తమాన అమ్మవారికి పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, కుంకుమార్చన, తదితర పూజా కైకర్యాల అనంతరం పట్టు వస్త్రాలతో అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు అందుకొని మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని, ప్రతి ఆదివారం ఆలయానికి వస్తున్నటువంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు ఏర్పాటు చేస్తూ జాగ్రత్తలు వహిస్తున్నామని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వహణ ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు ఎండోమెంట్ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎపిటోరియా ఫార్మా ఆధ్వర్యంలో హైపర్టెన్షన్ పై అవగాహన సదస్సు



కదిలించే వార్త:- రణస్థలం



మే - 17, ప్రపంచ హైపర్‌టెన్షన్ దినోత్సవం -- 2026 సందర్భంగా తిరుమల మెడికోవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో పైడిభీమవరం లోని అపిటోరియా ఫార్మా కంపెనీలో అవగాహన సదస్సు, నిర్వహించారు. ఉచిత ఆరోగ్య శిబిరం మరియు ర్యాలీ విజయవంతంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమం ద్వారా రక్తపోటు (హైపర్‌టెన్షన్) పై అవగాహన, నివారణ చర్యలు, ముందస్తు గుర్తింపు మరియు ఆరోగ్యకరమైన జీవన విధానం యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు.ఈ కార్యక్రమానికి ఎపిటోరియా ఫార్మా సైట్ హెడ్ శ్రీ టి. రాజశేఖర రెడ్డి గారు, హెడ్ -- హెచ్‌ఆర్ మరియు అడ్మిన్ శ్రీ పి. నారాయణరావు గారు, మెడికల్ ఆఫీసర్ డా. పి. నారాయణరావు గారు, కార్డియాలజిస్టులు డా. శ్రీ కిరణ్ గారు, డా. యు. ఉమాదేవి గారు, సెంటర్ హెడ్ శ్రీ పి.ఎన్. పవన్ కుమార్ గారు మరియు సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.ఆరోగ్య శిబిరంలో పాల్గొన్న వారికి ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, రక్తపోటు నియంత్రణ, సరైన ఆహారం, వ్యాయామం, ఒత్తిడి నియంత్రణ మరియు నివారణ ఆరోగ్య సంరక్షణపై నిపుణులైన వైద్యులు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమాన్ని సంస్థ యాజమాన్యం మరియు సిబ్బంది అభినందిస్తూ, అవగాహన కార్యక్రమాలు మరియు ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# యువతులకు పసుపు, కుంకుమ పంపిణీ

**- భూమిరెడ్డి ఉమాదేవి**



పులివెందుల కదిలించే వార్త మే 17 పులివెందుల నూతన ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివాహం కాని యువతులకు మంగళద్రవ్యాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ప్రముఖ దాత గుడిపాటి నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భూమిరెడ్డి ఉమాదేవి చేతుల మీదుగా యువతులకు పసుపు, కుంకుమలను అందజేశారు. యువతులకు త్వరగా వివాహాలు జరగాలని,వారు జీవితంలో స్థిరపడాలని ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ పూజా కార్యక్రమంలో స్థానిక భక్తులు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చిత్తూరు జిల్లాలోని కాణిపాకం దేవాలయానికి విచ్చేసిన రాష్ట్ర హోమ్ మంత్రి శ్రీమతి వంగలపూడి అనిత మర్యాదపూర్వకంగా స్వాగతం పలికిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి, IPS.





చిత్తూరు కదిలించే వార్త 17 మే

చిత్తూరు లోని శ్రీ వరసిద్ధి కాణిపాక వినాయక స్వామి దర్శనార్థం కాణిపాకం దేవాలయానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం మంత్రి శ్రీమతి వంగలపూడి అనిత గారిని కాణిపాకం నందు మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ శ్రీ తుషార్ డూడి, ఋూా పూలమొక్కతో స్వాగతం పలికారు. అనంతరం అడిషనల్ ఎస్పీ శ్రీ రాజశేఖర్ రాజు , చిత్తూరు ాణూా శ్రీ జె. వెంకటనారాయణ మరియు ఇతర పోలీసు అధికారులు కలిసి స్వాగతం పలికారు.

# అంతర్జాతీయ ఎయిడ్స్ కొవ్వొత్తుల స్మారక దినం సందర్భంగా ఎయిడ్స్ బాధితులకు నివాళి



పులివెందుల కదిలించే వార్త మే 17 పులివెందుల పట్టణంలోని మహాత్మా గాంధీ కూడలిలో అంతర్జాతీయ ఎయిడ్స్ కొవ్వొత్తుల స్మారక దినం సందర్భంగా ఆదివారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హెచ్ఐవీ/ఎయిడ్స్ కారణంగా మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుతూ కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ హెచ్ఐవీ/ఎయిడ్స్ పై సమాజంలో ఇంకా అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ఎయిడ్స్ బాధితులను వివక్షకు గురి చేయకుండా వారికి మానవత్వంతో సహకారం అందించాలని పిలుపునిచ్చారు. వ్యాధి నియంత్రణకు జాగ్రత్తలు, పరీక్షలు మరియు సమయానికి చికిత్స ఎంతో ముఖ్యమని తెలిపారు. అలాగే ఎయిడ్స్ నివారణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఐసీటీసీ కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య, మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, సీనియర్ అసిస్టెంట్ నరేష్, సీడీఎస్ మేనేజర్ వల్లి, టీబీ సూపర్ వైజర్ భాగ్యలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ నాయక్, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొని ఎయిడ్స్‌తో మృతి చెందిన వారిని స్మరించుకున్నారు.

# పోలీసుల సమర్థత బాధితులకు భరోసా

## - సామాన్యుల సంరక్షణకే ప్రాధాన్యత
## - పులివెందుల అర్బన్ సీఐ శ్రీరాం

పులివెందుల కదిలించే వార్త మే 17

బాధితులకు భరోసా కల్పించడంలో పోలీసుల సమర్థత వినియోగపడాలని, విధి నిర్వహణలో సామాన్యుల సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని పులివెందుల అర్బన్ సీఐ శ్రీరాం పేర్కొన్నారు. ఆదివారం అర్బన్ స్టేషన్ నందు వివిధ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ స్టేషన్కు వచ్చినటువంటి ప్రజలతో అర్బన్ సీఐ శ్రీరామ్ ఎంతో సహనంతో సమస్యలు వింటూ బాధితులతో అదే విధంగా ప్రత్యర్థుల వివరణతో సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ప్రజలు అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండి శాంతియుత వాతావరణం లో జీవనాన్ని కొనసాగించాలని, అసాంఘిక శక్తుల సమాచారాలను సామాజిక బాధ్యతతో పోలీస్ సిబ్బందికి తెలియజేసినప్పుడే సమాజంలో మంచి వాతావరణం ఏర్పడుతుందని అలాగే బాధితులకు భరోసా కల్పించడంలో పోలీస్ సిబ్బంది తమ సమర్థతను మరింత



మెరుగుపరుచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాధిత ప్రజలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని బాలల్లో ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయాలి

## - రాయలసీమ ప్రీమియర్ లీగ్ విజేతలకు బహుమతులు
## - ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి






పులివెందుల కదిలించే వార్త మే 17

పులివెందుల పట్టణంలోని అంబకపల్లి సర్కిల్ లో వున్న రాయలసీమ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించిన రాయలసీమ ప్రీమియర్ లీగ్ ఆర్ పి ఎల్ యూ -12, యూ-14 క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన జట్లకు, ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిలిలి ముఖ్య అతిథిగా హాజరై బహుమతులను ప్రదానం చేశారు. ఈ




సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని బాలల్లో ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి టోర్నమెంట్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. చిన్న వయస్సు నుంచే క్రీడలపై మక్కువ పెంచుకోవడం వల్ల శారీరక ధృడత్వంతో పాటు మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ లభిస్తాయని పేర్కొన్నారు. రాయలసీమ క్రికెట్ అకాడమీ నిర్వాహకులు చిన్న పిల్లల కోసం ఆర్ పి ఎల్ లీగ్‌ను విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ ముగింపు మరియు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో పులివెందుల మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తుగుట్ల రాఘవరెడ్డి , పులివెందుల అర్బన్ సీఐ శ్రీరామ్, క్రికెట్ అకాడమీ నిర్వాహకులు నిత్యానంద రెడ్డి, బొజ్జా మైసూరా రెడ్డి , తాళ్లపల్లి వెంకటేశ్వర రెడ్డి , జ్ఞానేశ్వర్ నాయుడు , అజమాతుల్లా , పలువురు క్రీడాభిమానులు, క్రీడా కారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం

## - ఉపాధ్యాయులకు ఘన సన్మానం



వేముల కదిలించే వార్త మే 17

వేముల మండలం చాగలేరు గ్రామంలోని జిల్లా ఉన్నత పాఠశాల లో 2003 -2004- 2005 సంవత్సరాల లో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు ఈసందర్భంగా తమకు విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను దుశ్శాలువ పూల మాల లతో సత్కరించారు దాదాపు గా 25 సంవత్సరాల తర్వాత విద్యార్థులు అందరూ తమ ఆత్మీయ సమావేశం కి ఆహ్వానించడం చాలా సంతోషం అని ఉపాధ్యాయులు తెలియచేశారు ఈ కార్యక్రమంలో తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులు లక్ష్మయ్య, రాజశేశ్వరి లు అలాగే విద్యార్థులు రాంబాబు,హరి క్రిష్ణ,వెంకట రమణలు మరణించడం తో అందరూ వారికి నివాళులు అర్పించారు అనంతరం చిన్న నాటిజ్ఞాపకాలు నెమరు కుంటు ఈ కార్యక్రమం ముగించారు ఈ కార్యక్రమంలో గురువు లు విద్యార్థులు పాల్గొన్నారు

# వక్ఫ్ ఎడ్యుకేషన్ మిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన "తాలీమ్-ఎ-హునర్ టాలెంట్ టెస్ట్--2026" పరీక్షను



తిరుపతి రూరల్ కదిలించే వార్త 17 మే

తిరుపతి జిల్లాలో ఆదివారం విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి శ్రీ కె. చిన్నారెడ్డి తెలిపారు. జిల్లాలోని రెండు పరీక్షా కేంద్రాలలో మొత్తం 467 మంది అభ్యర్థులకు పరీక్ష నిర్వహించగా, అందులో 405 మంది హాజరై 86.72 శాతం హాజరు నమోదైందన్నారు. 62 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వారీగా ఎస్‌పీజేఎన్ఎం మున్సిపల్ హై స్కూల్, సరోజినీదేవి రోడ్, తిరుపతిలో 251 మందికి పరీక్ష నిర్వహించగా 211 మంది హాజరై 40 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. అలాగే టీపీపీఎం కార్పొరేషన్ మున్సిపల్ హై స్కూల్, టాటా నగర్, తిరుపతిలో 216 మందికి పరీక్ష నిర్వహించగా 194 మంది హాజరై 22 మంది గైర్హాజరయ్యారని వివరించారు. జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, ఐ.ఏ.ఎస్ ఆదేశాల మేరకు పరీక్షలను ప్రశాంత వాతావరణంలో, అన్ని ఏర్పాట్ల మధ్య సజావుగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి శ్రీ కె. చిన్నారెడ్డి పర్యవేక్షించగా, APSMFC ED హరినాథ్ రెడ్డి మరియు వక్ఫ్ బోర్డ్ ఇన్‌స్పెక్టర్ వసీం కేంద్ర ఇన్‌చార్జిలుగా విధులు నిర్వహించారు.

# శతావధాని శ్రీశ్రీశ్రీ భరత్ శర్మ జన్మదిన రాయలసీమ రంగస్థలం చైర్మన్



తిరుపతి కదిలించే వార్త 17 మే

తిరుపతిలో పుట్టినరోజు శుభాకాంక్షలు కలియుగ వెంకటేశ్వర స్వామి దివ్య ఆశీస్సులతో మరెన్నో జన్మదినాలు సంపూర్ణ ఆరోగ్యంగా జరుపుకోవాలని కోరుతూ వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్ కార్యదర్శి కేఎన్ రాజ సభ్యులు మల్లారపు రవిప్రసాద్ తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి బ్రహ్మానందం లోక ప్రభాకర్ నాయుడు పురోహితుడు సురేష్ కొట్టే సుబ్రమణ్యం రెడ్డి తదితరులు



# తిరుమల89.40 శాతం పచ్చదనంతో కళకళలాడుతున్న తిరు గిరులు

## - అరణ్య సంపద పరిరక్షణలో టీటీడీ అటవీ శాఖ దేశంలోనే అగ్రగామి
## - స్థానిక వృక్ష సంపద పునరుద్ధరణకు విస్తృత చర్యలు

తిరుమల కదిలించే వార్త 17 మే


తిరుమల తిరుపతి దేవస్థానములో అటవీ శాఖ 1980 సంవత్సరం నుండి శేషాచల అరణ్య సంపదను పరిరక్షిస్తూ, పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ, కోట్లాది మంది భక్తుల ఆధ్యాత్మిక అవసరాలకు అనుగుణంగా సేవలు అందిస్తోంది. తూర్పు కనుమల్లో విస్తరించిన పవిత్ర శేషాచల పర్వత శ్రేణుల్లోని అరణ్య ప్రాంతాలను సంరక్షిస్తూ జీవ వైవిధ్య పరిరక్షణలో కీలక పాత్రను పోషిస్తోంది. టీటీడీ అటవీ విభాగ పరిధిలో మొత్తం 2719 హెక్టార్ల విస్తీర్ణంలో అరణ్య ప్రాంతం ఉండగా, తాజా ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ నివేదిక (×ూఖీ=) ప్రకారం 89.40 శాతం మేర అటవీ ప్రాంతం నమోదు కావడం విశేషం. ఇది దేశంలోనే అత్యుత్తమైన స్థానంలో టీటీడీని నిలిపింది. సుమారు 2431 హెక్టార్లలో అటవీ ప్రాంతాలు ఉన్నాయి. ఇవి కార్బన్ నిల్వలు, వాతావరణ నియంత్రణ, జీవ వైవిధ్య సంరక్షణకు ముఖ్యంగా దోహదపడుతున్నాయి.

వివిధ అటవీ సిబ్బంది విధులు:

టీటీడీ అటవీ విభాగాన్ని డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. తిరుమలలో రెండు, తిరుపతిలో రెండు చొప్పున మొత్తం నాలుగు ఫారెస్ట్ రేంజ్‌లు ఉన్నాయి. ప్రతి రేంజ్‌ను ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పర్యవేక్షిస్తున్నారు. ఫీల్డ్ స్థాయిలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు, సిబ్బంది సమన్వయంతో అటవీ పరిరక్షణ చేపడుతున్నారు.

అటవీ సంరక్షణ చర్యలు:

అటవీ సంపద సంరక్షణలో భాగంగా 24 గంటల ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం పహారా నిర్వహిస్తూ అక్రమ చెట్ల నరికివేత, వేట చర్యలను అరికడుతున్నాయి. అటవీ అగ్నిప్రమాదాల నివారణకు ప్రత్యేక ఫైర్ లైన్లు నిర్వహించడంతో పాటు శిక్షణ పొందిన బృందాలు వేగంగా స్పందించి 100 శాతం వరకు అగ్నిమాపక చర్యలు చేపడుతున్నాయి. ప్రతి సంవత్సరం 26.5 లక్షల చదరపు మీటర్ల మేర ఫైర్ లైన్లు నిర్వహిస్తున్నారు. 576 హెక్టార్లలో స్వదేశీ మొక్కల పెంపకం:జీవ వైవిధ్య పరిరక్షణలో భాగంగా విదేశీ జాతికి చెందిన అకేషియా చెట్ల స్థానంలో స్థానిక వృక్ష సంపదను పునరుద్ధరించే కార్యక్రమాన్ని టీటీడీ చేపట్టింది. ఈ మేరకు 576



హెక్టార్లలో స్థానిక జాతులైన రావి, మర్రి, జువ్వి, మేడి, సంపంగి, మామిడి, గంధం, ఎర్రచందనం, ఉసిరి, నేరేడు వంటి మొక్కలను దశలవారీగా నాటుతున్నారు. ఇప్పటివరకు 22 హెక్టార్లలో పనులు పూర్తయ్యాయి.

ప్రత్యేక నర్సరీల ద్వారా నాణ్యమైన మొక్కల సరఫరా:

టీటీడీ పరిధిలోని నాలుగు ఫారెస్ట్ రేంజ్‌లలో ప్రత్యేక నర్సరీలను నిర్వహిస్తూ స్థానిక జాతుల మొక్కలు, అలంకార మొక్కలు, ఔషధ మొక్కలను పెంచుతున్నారు. అటవీ పునరుద్ధరణ కార్యక్రమాలకు అవసరమైన నాణ్యమైన మొక్కలను ఈ నర్సరీల ద్వారా సరఫరా చేస్తున్నారు.

ఏనుగులు, చిరుతలు సహా వన్యప్రాణుల రక్షణకు చర్యలు:

శేషాచల అరణ్యాల్లో ఏనుగులు, చిరుతలు, ఎలుగుబంట్లు, పాములు వంటి అనేక వన్యప్రాణులు నివసిస్తున్నాయి. మానవ -- వన్యప్రాణి ఘర్షణలను తగ్గించేందుకు, గాయపడిన జంతువులను రక్షించేందుకు టీటీడీ అటవీ విభాగం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. వేసవి తీవ్రత దృష్టిలో ఉంచుకుని అటవీ ప్రాంతాల్లో జంతువుల దాహార్తి తీర్చేందుకు సాసర్ పిట్స్ (ప్రత్యేక నీటి గుంతలు) ఏర్పాటు చేసి వాటిలో నీటిని నింపడం జరుగుతోంది. దీంతో నీటి కోసం అడవి జంతువులు మానవ ప్రాంతంల్లోకి వచ్చే అవకాశాలు పూర్తిగా తగ్గడం జరిగింది. అలాగే దర్శన క్యూ లైన్ ప్రాంగణాల్లో మూడు స్నేక్ రెస్క్యూ బృందాలను నిరంతరం అప్రమత్తంగా ఉంచడం జరుగుతోంది.

అదేవిధంగా భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రమాదకరమైన చెట్లను గుర్తించి తొలగించడం, గాలివానల కారణంగా పడిపోయిన చెట్లను తొలగించడం, రహదారుల పక్కన చెట్ల కొమ్మలను క్రమం తప్పకుండా తొలగించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

ఆలయ పూజ కైంకర్యాలలో అటవీ శాఖ పాత్ర :

అలాగే తిరుమల మరియు టీటీడీ ఆలయ అవసరాల కోసం శ్రీగంధం చెక్కలు, వంట చెరుకు, దర్భ గడ్డి, ఇతర పూజా సామగ్రిని టీటీడీ ఫారెస్ట్ విభాగం సమకూరుస్తోంది. తిరుమల, తిరుపతిలోని రహదారి డివైడర్లు, ఉద్యానవనాలు, పచ్చదన అభివృద్ధి కార్యక్రమాలను కూడా నిర్వహిస్తోంది. మొత్తం 24 కిలోమీటర్ల మేర రహదారి డివైడర్లు, 25 ఉద్యానవనాలను సంరక్షిస్తోంది.

ఔషధ వనాల పెంపకం:

అరుదైన మరియు ఔషధ గుణాలు కలిగిన వృక్ష జాతుల

పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించిన టీటీడీ, ఆయుర్వేద ఔషధాల తయారీకి అవసరమైన ముడి పదార్థాలను కూడా సరఫరా చేస్తోంది.

ప్రస్తుతం పవిత్ర వనం, దివ్య ఔషధ వనం, పాలమనేరు టింబర్ ప్లాంటేషన్, వన్యప్రాణి ఘర్షణల నివారణకు వైల్డ్‌లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా భాగస్వామ్యం, కొండల పచ్చదనం పెంపు వంటి పలు కీలక ప్రాజెక్టులను టీటీడీ ఫారెస్ట్ విభాగం అమలు చేస్తోంది.

పవిత్ర అరణ్య సంపదను సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు ప్రకృతి వారసత్వాన్ని అందించడం టీటీడీ అటవీ విభాగం ప్రధాన లక్ష్యంగా పని చేస్తోంది.

# ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి పుస్తకావిష్కరణ

**తిరుపతి కదిలించే వార్త 17 మే**

తిరుపతిలో స్వీయ అనుభవాలను శాస్త్రీయతతో నిరూపణ చేసి ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి అనే పుస్తకాన్ని దొరై రాజ్ అందించారని ఎస్వీ వెటర్నరీ యూనివర్సిటీ వీసీ ఆచార్య జంపాల వెంకటరమణ పేర్కొన్నారు.విశ్వామిత్ర సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం యశోద నగర్ లోని వేమన విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవడానికి అనుసరించాల్సిన 50 మార్గాలను రచయిత ఈ పుస్తకంలో సూచించారని చెప్పారు. అధ్యక్షత వహించిన కథా రచయిత ఆర్. సి. కృష్ణస్వామి రాజు మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన అంశాలను దొరై రాజ్ తనదైన శైలిలో వివరించి అందుబాటులోకి తీసుకురావడం వెనుక ఎంతో అనుభవం,కష్టం దాగి ఉందని అన్నారు.విశిష్ట అతిథిగా పాల్గొన్న ఉద్యోగ సోపానం ఎడిటర్ ఎస్. వి. సురేష్ మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక యుగంలో అక్షరం తన రూపాన్ని మార్చుకుందని అయినా అక్షరం విలువ తగ్గలేదని అన్నారు. వ్యక్తిత్వ వికాసానికి సంబంధించి అందరికీ అర్థమయ్యేలా సులభ శైలిలో ఉన్న ఇలాంటి పుస్తకాన్ని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా చదవాలని సూచించారు.రచయిత దొరై రాజ్ స్పందిస్తూ గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చిన తనలోని జ్వలించే తపన ఆధారంగా ప్రతి ఒకరు ఉన్నత స్థితికి చేరుకోవడానికి అనువుగా ఈ పుస్తకాన్ని రాసినట్లు చెప్పారు. ప్రాచ్య పరిశోధన సంస్థకు చెందిన డాక్టర్ టి.రాజశేఖర్ పుస్తక సమీక్ష చేయగా మహిళా వర్సిటీ అసిస్టెంట్



ప్రొఫెసర్ డాక్టర్ వై. సుభాషిణి,భాషా శాస్త్రవేత్త ఎస్. భాస్కర్ రాజు ఆత్మీయ అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో సొసైటీ వ్యవస్థాపక కార్యదర్శి డాక్టర్ కే.సుబ్రహ్మణ్యం, దాసరి చంద్రయ్య,ఏ. మల్లేశ్వరరావు, డాక్టర్.బి. చక్రపాణి, సీఎన్ శరవణ, ప్రియాంక,ప్రేమ్ చంద్ విశ్వనాథరాజు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 21వ తేదీ నిర్వహించే భారీ బహిరంగ సభకు తరలి రావాలి

**- రాష్ట్ర అధ్యక్షులు దుడెం రెడ్డి బాబు**

**కడప మే 17 కదిలించే వార్త**

దేశ రాజధాని ఢిల్లీలో కొలీ సమాజ్ జాతీయ ముదిరాజ్ సంక్షేమం సంఘం ఆద్వర్యంలో జూన్ 21న నిర్వహించే భారీ బహిరంగసభకు ముదిరాజ్ కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరూ పాల్గొని తమ సత్తా ఏమిటో చాటి చెప్పాలని ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుడెం రెడ్డిబాబు పిలుపునిచ్చారు.కడప నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ సంక్షేమ సంఘం 2వ రాష్ట్ర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డిబాబు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఉన్న ముదిరాజ్ కులస్తులను ఏకం చేస్తూ మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌గొవింద్, ఎంపీ వీరేంద్ర కశ్యప్, వర్కింగ్ ప్రెసిడెంట్ భూపతి పిలుపుమేరకు ఢిల్లీలో భారీ బహిరంగసభ నిర్వహించనున్నామన్నారు. ఈ సభకు ఢిల్లీ సీఎం రేఖాగుప్తా అతిథిగా రానున్నారన్నారు. తమ రిజర్వేషన్లను సాధించుకునేందుకు, ముదిరాజ్‌లకు దేశ వ్యాప్తంగా ఒకే కులం, ఒకే పేరు పెట్టాలన్న ఉద్దేశ్యంతో ఈ సభ జరుగుతోందన్నారు. ఇటువంటి తరుణంలో రాష్ట్రం నుంచి కూడా ముదిరాజ్‌ల సత్తా ఏమిటో చాటిచెప్పాల్సిన అవసరం ఉందన్నారు. 2019–24లో వైసీపీప్రభుత్వం లక్షా 80 వేల మంది అని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 3 లక్షల మందికి ముదిరాజ్ సామాజిక వర్గీయులు ఉన్నారని తెలియజేసిందన్నారు. ఉమ్మడిరాష్ట్రంలో కోటి మంది ఉన్న జనాభాలో తెలంగాణలో 60 లక్షల మందిపోను మిగిలిన 40 లక్షల మంది మన రాష్ట్రంలో ఉండాల్సి ఉండగా గత, ప్రస్తుత పాలకులు తమను మభ్యపెట్టే చర్యలు చేపడుతున్నాయన్నారు. బీసీల్లో అత్యంత వెనుకబడిన ముదిరాజ్ కులస్తులకు రిజర్వేషన్లు, ఉద్యోగ, ఉపాధిలో తోడ్పాటు, ప్రభుత్వంలో పనిచేస్తున్న ముదిరాజ్‌లకు పదోన్నతులు




కల్పించాలని, ప్రైవేటు సంస్థల్ల పనిచేస్తున్న వారికి రిజర్వేషన్లు కల్పించకుండా పాలకుల ప్రలోభాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తమను ఓటుబ్యాంకుగా మార్చుకుని మభ్యపెట్టే చర్యలను ఖండిస్తూ తమను బీసీ--ఏలో చేర్చాలని, రిజర్వేషన్లు పెంచాలని, అవసరమైతే ఎస్సీ సామాజికవర్గంలో చేర్చి ముదిరాజ్ కులస్తులను అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు

**- యువత మత్తు పదార్థాలు వాడితే జీవితం అంధకారమవుతుంది.**

**కడప/నిర్మల్ మే. 17 కదిలించే వార్త**

సమాజంలో డ్రగ్స్ మహమ్మారి వ్యసనం విశ్వరూపం దాల్చుతోంది. ఇది ఒక్క వ్యక్తిని మాత్రమే కాదు, కుటుంబాన్ని, సమాజాన్ని, దేశాన్ని కూడా మింగేస్తోంది అని సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణా రాష్ట్ర సమాచార హక్కు విభాగం చైర్మన్ డా. సాప పండరి పేర్కొన్నారు. ఆదివారం నిర్మల్ జిల్లా, లక్ష్మణచందా మండలం, చామన పల్లిలో జిల్లా చైర్మన్ డా. అయిట్ల సుదర్శన్ ఆధ్వర్యంలో మాధక ద్రవ్యాల నిర్మూలన, యువత భవిష్యత్తు మన బాధ్యత అనే అంశం పైన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డా. సాప పండరి మాట్లాడుతూ తమ జాతీయ చైర్మన్, ప్రముఖ న్యాయవాది డా. కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాల మేరకు డ్రగ్స్ నియంత్రణ కోసం ఈ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మాదకద్రవ్యాల వ్యసనం అనేది ఒక మానసిక ఆరోగ్య సంబంధిత వ్యాధిగా గుర్తించబడిందని, దీన్ని మాదకద్రవ్య వినియోగ రుగ్మత అని కూడా పిలుస్తారని పండరి అన్నారు. డ్రగ్స్ శారీరక నాశనాన్ని, మానసిక విపరీతాలను, కుటుంబ బంధాల విచ్ఛిన్నాన్ని, సామాజిక శిక్షను తెచ్చిపెడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రావణి మాట్లాడుతూ నిషేధిత మాదకద్రవ్యాలు నల్లమందు, మార్ఫిన్, హెరాయిన్, చరస్, గంజాయి, మారిజువానా, కొకైన్, ఎవరైనా వాడితే లేదా అమ్మినట్టు తెలిస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. విద్యార్థులపై ప్రభావం, చదువులో వెనుకబడటం, మానసిక స్థిరత్వం కోల్పోవడం, ఆత్మహత్యల శాతం పెరగడం, క్యాంపస్‌లో నేరప్రవర్తనలు, హరాస్మెంట్ పెరగడం, కుటుంబాలపై ప్రభావం, ఆర్థికంగా దిగజారటం, కుటుంబ బంధాల విచ్ఛిన్నం, నేరాల శాతం పెరుగుతుంది, హింసాత్మక సంఘటనలు, మహిళలపై దాడులు, డ్రగ్ మాఫియాల పుట్టుక, శాంతిభద్రతలు ముప్పు ఏర్పడుతుంది అని అన్నారు. అనంతరం ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్.



సి నిర్మల్ జిల్లా చైర్మన్ డా. అయిట్ల సుదర్శన్ మాట్లాడుతూ యువత డ్రగ్స్, మాదక ద్రవ్యాలకు బానిసలై విలువైన జీవితాన్ని కోల్పోతున్నారని, మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా ఎక్కువై అనేకమంది బానిసలవుతున్నారని అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. యువత చెడు వ్యసనాల పట్ల ఆకర్షితులు కాకుండా ఆరోగ్యవంతమైన జీవితంపై ఆశలు పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగారెడ్డి, చింతల్ చందా సర్పంచ్ వాడ్నాల వెంకట్, చామనపల్లి మాజీ సర్పంచ్ గంగాధర్, మాజీ ఉప సర్పంచ్ రమణ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూమన్న, ప్రముఖ కళాకారుడు తిరునగరి సుధాకర్, పలువురు హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కిరాణా బిల్లును సగానికి సగం తగ్గించే మ్యాజిక్ ట్రిక్స్.. షాపుకు వెళ్లినప్పుడు ఇలా చేస్తే చాలు

..కిరాణా సామాను కొనడం ఇప్పుడు సామాన్యుడికి తలకు మించిన భారంగా మారుతోంది. సూపర్ మార్కెట్‌కు వెళ్లి నాలుగు కూరగాయలు, ఒక నూనె డబ్బా, కొద్దిగా గోధుమ పిండి కొని బిల్లు కట్టేసరికి జేబులు ఖాళీ అయిపోతున్నాయి. ధరలు పెరుగుతున్న ఈ రోజుల్లో.. నయా పైసా వృధా కాకుండా నెలవారీ కిరాణా బిల్లును సగానికి సగం ఎలా తగ్గించుకోవచ్చో తెలుసా?

కిరాణా బిల్లును సగానికి సగం తగ్గించే మ్యాజిక్ ట్రిక్స్.. షాపుకు వెళ్లినప్పుడు ఇలా చేస్తే చాలు..ప్రస్తుత రోజుల్లో మార్కెట్‌కు వెళ్లాలంటేనే సామాన్యుడు హడలిపోతున్నాడు. కూరగాయలు, గోధుమ పిండి, వంట నూనె.. ఇలా ఏది ముట్టినా ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ప్రతి వారం కిరాణా బిల్లులు పెరుగుతున్నాయే తప్ప తగ్గడం లేదు. అయితే ధరలు పెరుగుతున్నాయని మనకు ఇష్టమైన ఆహారాన్ని వదులుకోవాల్సిన అవసరం లేదు. షాపింగ్ చేసే విధానంలో కొన్ని చిన్న చిన్న మార్పులు, తెలివైన అలవాట్లను అలవర్చుకుంటే.. ఎలాంటి పరిమితులు లేకుండానే నెలకు వేల రూపాయల బడ్జెట్‌ను ఆదా చేసుకోవచ్చు. ఆ సీక్రెట్ కిచెన్ బడ్జెట్ హ్యాక్స్ ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

వెళ్లేముందే ఒక ప్లాన్.. ముందస్తు జాబితా

ఎలాంటి అవగాహన లేకుండా నేరుగా కిరాణా దుకాణంలోకి అడుగుపెట్టడమే అధిక ఖర్చుకు ప్రధాన కారణం. షాపింగ్‌కు బయలుదేరే ముందు మీ వంటగదిలో ఇప్పటికే ఏమేం వస్తువులు ఉన్నాయో ఒకసారి చెక్ చేయండి. ఆ వారానికి చేసుకోబోయే వంటల గురించి ఒక స్థూలమైన ఆలోచనతో అవసరమైన వాటి జాబితా రాసుకోండి. దీనివల్ల ఉన్న వస్తువులనే మళ్లీ కొనడం, అనవసరమైన వాటిపై డబ్బులు వృథా చేయడం లాంటివి అస్సలు జరగవు.యూనిట్ ధర గమనించండి

ఇది చాలా మందికి తెలియని ఒక నిశ్శబ్ద బడ్జెట్ హీరో. మీరు సూపర్ మార్కెట్ షెల్ఫ్‌లపై చూసే చిన్న ప్రైస్ ట్యాగ్‌లపై కిలోకు, 100 గ్రాములకు లేదా లీటరుకు ఎంత ఖర్చవుతుందో రాసి ఉంటుంది. ప్యాకెట్లు చూడటానికి భిన్నంగా కనిపించినప్పటికీ, రెండు బ్రాండ్ల అసలు ధరను పోల్చడానికి ఈ యూనిట్ ప్రైస్ మీకు హెల్ప్ చేస్తుంది. కొన్నిసార్లు పెద్ద ఫ్యామిలీ ప్యాక్ కంటే చిన్న ప్యాకెట్లే లాభదాయకంగా ఉండటం చూసి మీరే ఆశ్చర్యపోతారు.

హోల్‌సేల్‌గా కొనండి.. కానీ ఒక కండిషన్

బియ్యం, పప్పులు, నట్స్, మసాలాలు, క్లీనింగ్ లిక్విడ్స్ వంటి నిత్యావసరాలను ఎక్కువ మొత్తంలో కొనడం వల్ల ఎక్కువ డిస్కౌంట్ లభిస్తుంది. అయితే త్వరగా పాడైపోయే వస్తువులు లేదా ఎప్పుడో ఒకసారి వాడే వస్తువులను బల్క్‌గా కొని వృథా చేయకండి. మీ వంటగదిలో నిత్యం ఉపయోగించే వాటిని మాత్రమే ఎక్కువ మొత్తంలో కొనండి.ఆఫర్లు, సేల్స్‌ను క్యాష్ చేసుకోండిసూపర్ మార్కెట్లు, ఆన్‌లైన్ యాప్స్ క్రమం తప్పకుండా వీకెండ్ సేల్స్ లేదా మంత్లీ డిస్కౌంట్స్ పెడుతుంటాయి. మీరు రెగ్యులర్‌గా వాడే ఖరీదైన బ్రాండెడ్ వస్తువులపై తగ్గింపులు ఉన్నప్పుడు వాటిని కాస్త ఎక్కువ మొత్తంలో కొని నిల్వ చేసుకోవడం మంచిది. అయితే, ఆఫర్ ఉంది కదా అని మీ జాబితాలో లేని అనవసరమైన వస్తువులను కొని ట్రాప్‌లో పడకండి.

ఆకలిగా ఉన్నప్పుడు షాపింగ్ వద్దు

ఇది చాలా చిన్న విషయంగా అనిపించవచ్చు, కానీ సైకాలజికల్‌గా ఇది పెద్ద మార్పు తెస్తుంది. ఆకలితో ఉన్నప్పుడు లేదా పరధ్యానంగా ఉన్నప్పుడు కిరాణా దుకాణంలోకి వెళ్తే.. మన మైండ్ జంక్ ఫుడ్స్, స్నాక్స్ వైపు లాగుతుంది. దీంతో లిస్ట్‌లో లేని వస్తువులను ఎమోషనల్ బయింగ్



ద్వారా కొనేస్తాం. కాబట్టి ప్రశాంతంగా ఏకాగ్రతతో ఉన్నప్పుడే షాపింగ్ చేయండి.

స్టోర్ బ్రాండ్స్‌కు మారండి

ప్రతీ వస్తువు పెద్ద పెద్ద సెలబ్రిటీలు యాడ్స్ ఇచ్చే బ్రాండ్‌దే అవ్వాల్సిన అవసరం లేదు. ఉప్పు, చక్కెర, పిండి, పప్పుల వంటి నిత్యావసర వస్తువుల్లో.. సూపర్ మార్కెట్ సొంత బ్రాండ్స్ తక్కువ ధరకే అదే నాణ్యతను అందిస్తాయి. క్వాలిటీ ఒకేలా ఉన్నప్పుడు బ్రాండ్ ఇమేజ్ కోసం ఎక్కువ డబ్బులు చెల్లించడం కంటే, స్టోర్ బ్రాండ్స్‌కు మారడం వల్ల బిల్లు బాగా తగ్గుతుంది.

వంటగదిలో ఉన్న వాటిని వాడేయండి

కొత్త సామాన్లు కొనడానికి ముందు.. మీ వంటగది షెల్ఫ్ వెనుక మర్చిపోయిన పప్పులు, సగం వాడిన మసాలా ప్యాకెట్లు, మిగిలిపోయిన పాస్తా వంటివి ఏమున్నాయో చూడండి. వారానికి ఒకసారి ఈ ఇన్వెంటరీ తనిఖీ చేయడం వల్ల ఒకే వస్తువును రెండుసార్లు కొనకుండా ఉండవచ్చు. ఉన్న వాటితోనే స్మార్ట్‌గా వంటలు ప్లాన్ చేయడం వల్ల ఆహారం వృధా కాదు, పైగా జేబులో డబ్బులూ మిగులుతాయి.

# క్రెడిట్ కార్డు బిల్లును ఈఎంఐలోకి మారుస్తున్నారా..? లాభ, నష్టాలు ఇవే..



క్రెడిట్ కార్డు బిల్లు కట్టలేక చాలామంది ఇబ్బందులు పడుతూ ఉంటారు. అలాంటివారు బిల్లును ఈఎంఐ రూపంలోకి మారుస్తారు. ఇలా మార్చడం వల్ల బిల్లు తగ్గుతుందని, వాయిదాల రూపంలో కట్టవచ్చని అనుకుంటారు. ఇలా చేయడం వల్ల లాభ, నష్టాలు ఏంటి? అనే వివరాలు చూద్దాం.ఈ మధ్య అందరూ క్రెడిట్ కార్డ్ వాడుతున్నారు. క్రెడిట్ కార్డ్ లేనివారంటూ ఎవరూ కనిపించడం లేదు. ఉద్యోగులు, వ్యాపారవేత్తలు అనే సంబంధం లేకుండా సామాన్యుల నుంచి వ్యాపారవేత్తల వరకు ప్రతీఒక్కరూ క్రెడిట్ కార్డ్ వాడుతున్నారు. అంతలా క్రెడిట్ కార్డ్ వినియోగం అనేది పెరిగిపోయింది. బ్యాంకులు కూడా తమ ఆదాయాన్ని పెంచుకునేందుకు క్రెడిట్ కార్డులను తెగ జారీ చేస్తున్నాయి. కస్టమర్లకు ఫోన్ చేసి మరీ క్రెడిట్ కార్డు తీసుకుంటే అనేక డిస్కౌంట్స్ ఇస్తామంటూ ఆఫర్లు మీద ఆఫర్లు ఇస్తున్నాయి. ఈ ఆఫర్లకు ఆశపడి క్రెడిట్ కార్డు తీసుకునేవారు కూడా ఉన్నారు. అయితే క్రెడిట్ కార్డువాడేవారు చాలామంది బిల్లు కట్టలేక.. ఆ బిల్లును ఈఎంఐ రూపంలోకి మార్చుకుంటారు. ఇలా మార్చుకోవడం వల్ల ఎలాంటి నష్టాలు ఉంటాయి..? బిల్లును ఈఎంఐ రూపంలో కి మార్చుకోవడం వల్ల సిబిల్ స్కోర్ ఎఫెక్ట్ అవుతుందా అనే విషయాలు చూద్దాం.

### సిబిల్ స్కోర్ పెరిగే అవకాశం

బిల్లును ఈఎంఐగా మార్చుకున్నప్పుడు.. టైమ్ ప్రకారం ఈఎంఐ చెల్లించాలి. ఇలాంటి సమయంలో మీ సిబిల్ స్కోర్ పెరుగుతుంది. అంతేకాకుండా క్రెడిట్ యుటిలైజేషన్ రేషియా పెరగకుండా చూసుకోవాలి. ఈ రేషియా 30 శాతంగా ఉంటుంది. దీనిని మించి మీరు ఖర్చు చేస్తే సిబిల్ స్కోర్ పడిపోతుంది. ఇక మీరు ఈఎంఐగా మార్చుకోవడం వల్ల బిల్లు చెల్లించాల్సిన సమయం కూడా పెరుగుతుంది.

### నష్టాలు ఇవే

బిల్లును ఈఎంఐ రూపంలోకి మార్చుకున్నందుకు ప్రాజెసింగ్ ఫీజ్, జీఎస్టీతో పాటు ఇతర ఫీజులు చాలా ఎక్కువగా ఉంటాయి. ఈ ఛార్జీలను మీ క్రెడిట్ కార్డు నుంచే బ్యాంకులు తీసుకుంటాయి. ఈఎంఐలు సకాలంలో చెల్లించకపోతే లేట్ ఫీజులు భారీగా ఉంటాయి. వీటిని గమనించుకుని క్రెడిట్ కార్డ్ బిల్లును ఈఎంఐ రూపంలోకి మార్చుకోవాలి. అవగాహన లేకుండా మార్చుకుంటే మీకే నష్టం జరుగుతుంది.

# గుడ్ న్యూస్.. త్వరలో కూత పెట్టనున్న వందే భారత్ స్లీపర్ రైళ్లు.. డేట్ ఫిక్స్..




వందే భారత్ రైళ్లు ఇండియాలో విజయవంతం కావడం, ప్రయాణికుల రద్దీ పెరుగుతుండటంతో స్లీపర్ రైళ్లను కూడా తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం గత కొన్నేళ్లుగా ప్రయత్నాలు చేస్తోంది. వీటి తయారీ వేగంగా జరుగుతుండగా.. త్వరలోనే ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నాయి. ఆ వివరాలు ఏంటో చూద్దాం.వందే భారత్ రైళ్లు ప్రస్తుతం దేశవ్యాప్తంగా సేవలు అందిస్తున్న విషయం తెలిసిందే. విడతల వారీగా ప్రధాన నగరాలన్నింటికీ ఈ సేవలను కేంద్రం ప్రవేశపెట్టింది. వందే భారత్ రైళ్ల రాకతో లగ్జరీతో పాటు వేగంగా ప్రయాణం చేయగలిగే సదుపాయం ప్రజలుకు అందుబాటులోకి వచ్చింది. అయితే ప్రస్తుతం నడుస్తున్న వందే భారత్ ట్రైన్లలో ఛైర్ కార్, నార్మల్ సిట్టింగ్ మాత్రమే అందుబాటులో ఉంటుంది. స్లీపర్ క్లాస్ ప్రస్తుతం సర్వీసులు అందిస్తున్న వందే భారత్ ట్రైన్లలో అందుబాటులో లేదు. అయతే త్వరలో స్లీపర్ క్లాస్ ట్రైన్లు కూడా అందుబాటులోకి రానున్నాయి.ఈ డిసెంబర్‌లో వందే భారత్ స్లీపర్ రైళ్లను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ఈ మేరకు రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ క్లారిటీ ఇచ్చారు. మొదటి ప్రొటోటైప్ స్లీపర్ రైళ్లల్లో కొన్ని సమస్యలు గుర్తించగా.. వాటిల్లో మార్పులు చేస్తున్నారు. వీటి సరిచేసిన తర్వాత మెరుగైన నాణ్యతతో స్లీపర్ రైళ్లు రాబోతున్నట్లు ఆయన చెప్పారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యం, అత్యంత ప్రమాణాలతో కూడిన ప్రయాణం అందించేందుకు ఒక్క చిన్న నిర్లక్ష్యం కూడా లేకుండా తీర్చిదిద్దుతున్నట్లు స్పష్టం చేశారు.

# తక్కువ ధరకే సరికొత్త ఇయర్ బడ్స్.. ఎంతసేపు పెట్టుకున్నా ఇబ్బందే ఉండదు..



మార్కెట్లోకి ఇటీవల కొత్త కొత్త ఇయర్ బడ్స్ వస్తున్నాయి.అత్యాధునిక ఫీచర్లు వీటిల్లో ఉంటున్నాయి. సాధారణంగా ఇయర్స్ బడ్స్ ఎక్కువసేపు వాడితే చెవికి కాస్త ఇబ్బందిగా ఉంటుంది. అలాంటి ప్రాబ్లం లేకుండా తాజాగా ఒక కంపెనీ స్కిన్ ఫ్రెండ్లీ ఇయర్ బడ్స్‌ను మార్కెట్లోకి తెచ్చింది.ఇయర్స్ బడ్స్‌ను ఇటీవల ఎక్కువమంది వాడుతున్నారు. సింపుల్‌గా ఉండటంతో పాటు ట్రెండీగా ఉండటంతో స్మార్ట్‌ఫోన్ ఉపయోగించేవారందరూ ఇయర్స్ బడ్స్‌ను కొనుగోలు చేస్తున్నారు. ఏఐ టెక్నాలజీ, వాయిస్ అసిస్టెంట్, నాయిస్ క్యాన్సలేషన్ అంటూ అనేక ఫీచర్లతో ఇయర్ బడ్స్ వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి. తాజాగా సెన్‌హైజర్ అనే కంపెనీ సౌండ్‌ప్రొటెస్ ప్లస్ ఇయర్ బడ్స్‌ను భారత్‌లో లాంచ్ చేసింది. దీని ధర ఎంత..? ఎలాంటి ఫీచర్లు ఉన్నాయి? అనే వివరాలు చూద్దాం. సాధారణంగా ట్రాఫిక్, ట్రావెలింగ్ సమయంలో డిస్టబెన్స్ వల్ల ఇయర్ బడ్స్‌లో వాయిస్ సరిగ్గా వినబడదు. కానీ సౌండ్‌ప్రొటెస్ ప్లస్ ఇయర్ బడ్స్ అలాంటి పరిస్థితుల్లో కూడా వాయిస్ క్లియర్‌గా వినిపించే ఫీచర్ తీసుకొచ్చారు. మూడు ఫిల్టర్లతో ఈ ఇయర్ బడ్స్‌ను ప్రవేశపెట్టారు. హై (20 ), మీడియం (17 ), లోసైండ్ (10 ) ఫిల్టర్లతో ఇవి అందుబాటులో ఉన్నాయి.మెమ్బ్రేన్ ఫిల్టర్ టెక్నాలజీతో వీటిని తయారుచేశారు. ఈ టెక్నాలజీ వల్ల ట్రాఫిక్ లేదా ట్రావెలింగ్ సమయంలో ఎలాంటి డిస్టబెన్స్ లేకుండా వాయిస్ క్లియర్‌గా వినపడుతుంది.

# కమల్ అమృత్ వాణి-138



సేవాభావసమాయుక్తం జీవనం పుణ్యవర్ధనం ।
పరహితరతః పుంసాం కీర్తిర్భవతి శాశ్వతీ ॥
తాత్పర్యం.
ఇతరులకు సేవ చేయడం గొప్ప గుణం. సేవాభావం మనసును పవిత్రం చేస్తుంది.
పరోపకారం గౌరవాన్ని తెస్తుంది. ఇతరుల ఆనందంలో నిజమైన సంతోషం ఉంది.
సేవ మనిషిని మహోన్నతునిగా చేస్తుంది. స్వార్థం తాత్కాలికం.
సేవ శాశ్వత గుర్తింపునిస్తుంది.
మానవసేవే మాధవసేవ.

## ఐపీఎల్ తన్ని తరిమేసింది.. కట్ చేస్తే.. 9 ఫోర్లు, 5 సిక్సర్లతో బౌలర్ల నడ్డి విరిచాడు.. ఎవరీ ప్లేయర్.?




ఐపీఎల్ తన్ని తరిమేసింది.. కానీ విదేశీ టోర్నీలలో మాత్రం తన సత్తా చాటాడు. ఇది అటుంచితే కెప్టెన్ గా మాత్రం విఫలమయ్యాడు. ఆడిన 4 మ్యాచ్ లలోనూ ఓటమిపాలై.. పేలవ ప్రదర్శన కనబరిచింది. మరి ఆ స్టోరీ ఏంటో ఇప్పుడు తెలుసుకుందామా. ఓ సారి లుక్కేయండి. ఐపీఎల్ తన్ని తరిమేసింది.. కట్ చేస్తే.. 9 ఫోర్లు, 5 సిక్సర్లతో బౌలర్ల నడ్డి విరిచాడు.. ఎవరీ ప్లేయర్.?ప్రపంచంలోనే రిచ్చెస్ట్ క్రికెట్ లీగ్ అంటేనే ఠక్కున మైండ్‌లోకి వచ్చేది ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్). ఈ లీగ్‌లో ఆడాలని ప్రతీ విదేశీ ప్లేయర్ ఉవ్విళ్ళూరుతుంటారు. అయితే ఇంగ్లాండ్ ప్లేయర్స్ మాత్రం కొంచెం డిఫెరెంట్. తమ దేశానికే ప్రాతినిధ్యం ఇస్తామని.. అదే మా ఫస్ట్ ప్రయారిటీ అంటూ వేలంలో అమ్ముడుపోయినా లీగ్ నుంచి అడ్డంగా వైదొలుగుతుంటారు. ఆ కోవకు చెందిన ప్లేయర్ ఇంగ్లాండ్ మాజీ ఓపెనర్ జాసన్ రాయ్. ప్రస్తుతం ఐపీఎల్‌లో జాసన్ రాయ్‌పై రెండేళ్ల బ్యాన్ ఉంది. అయితే మనోడు విదేశీ లీగ్స్‌లో మాత్రం తన సత్తా చాటుతున్నాడు. ప్రస్తుతం అబుదాబీ వేదికగా టీ10 లీగ్ జరుగుతోంది. ఇందులో జాసన్ రాయ్ రాయల్ చాంప్స్ తరపున బరిలోకి దిగాడు. అంతేకాదు ఆ జట్టుకు సారధ్య బాధ్యతలు కూడా చేపట్టాడు. పలు మ్యాచ్‌లలో కెప్టెన్ ఇన్నింగ్స్‌లు ఆడాడు గానీ.. తన జట్టుకు విజయాలు అందించడంలో విఫలమయ్యాడు. మొత్తంగా ఇప్పటివరకు ఆడిన 4 మ్యాచ్‌లలో 9 ఫోర్లు, 5 సిక్సర్లతో 96 పరుగులు చేశాడు. ఈ సమయంలో అతడి స్ట్రైక్ రేటు 162.71గా ఉంది. ఈ విధ్వంసకర ఓపెనర్ బ్యాట్‌తో తన ప్రతాపం చూపించినా.. కెప్టెన్‌గా విఫలమయ్యాడు. రాయల్ చాంప్స్ ఆడిన 4 మ్యాచ్‌లలో అన్నింటా ఓడిపోయి.. పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానంలో నిలిచింది. కాగా, జాసన్ రాయ్ గతంలో ఢిల్లీ క్యాపిటల్స్‌కు ప్రాతినిధ్యం వహించిన సంగతి తెలిసిందే.

## మా దగ్గర కోచ్ ఉద్యోగం ఖాళీ లేదు.. గౌతమ్ గంభీర్ కోచింగ్ పై ఐస్‌లాండ్ క్రికెట్ దారుణమైన సెటైర్



భారత జట్టు ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ టెస్ట్ క్రికెట్ ప్రదర్శన బాగా లేకపోవడంతో ప్రపంచవ్యాప్తంగా విమర్శలు వస్తున్నాయి. ఈ విమర్శల పరంపరలో ఐస్‌లాండ్ క్రికెట్ కూడా పాలుపంచుకుంది. తమ %శ% ఖాతాలో.. అభిమానుల సందేహాలు నివృత్తి చేస్తున్నాం. మా దేశానికి కోచ్‌గా ఉండటానికి గంభీర్‌ను పిలవడం లేదు. భారత జట్టు ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ టెస్ట్ క్రికెట్ ప్రదర్శన బాగా లేకపోవడంతో ప్రపంచవ్యాప్తంగా విమర్శలు వస్తున్నాయి. ఈ విమర్శల పరంపరలో ఐస్‌లాండ్ క్రికెట్ కూడా పాలుపంచుకుంది. తమ %శ% ఖాతాలో.. అభిమానుల సందేహాలు నివృత్తి చేస్తున్నాం. మా దేశానికి కోచ్‌గా ఉండటానికి గంభీర్‌ను పిలవడం లేదు. మా కోచ్ చాలా మంచివారు. మా జట్టు 2025లో 75% మ్యాచ్‌లు గెలిచింది అని వ్యంగ్యంగా పోస్ట్ చేసింది. గంభీర్ టెస్ట్ సమస్యలు ఇప్పుడు దేశంలోనే కాక, ప్రపంచవ్యాప్తంగా జోక్‌గా మారాయని ఈ పోస్ట్ స్పష్టం చేసింది. 2024 మధ్యలో భారత జట్టు కోచ్‌గా గంభీర్ బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి అతని టెస్ట్ రికార్డు ప్రశ్నార్థకంగా మారింది. అతని కోచింగ్‌లో భారత్ 12 ఏళ్లలో మొదటిసారిగా స్వదేశంలో న్యూజిలాండ్‌పై 0-3 వైట్‌వాష్‌తో ఓడిపోయింది. ఆ తర్వాత ఆస్ట్రేలియాలో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని 1-3 తేడాతో కోల్పోయింది. గణాంకాలు చూస్తే గంభీర్ ఆధ్వర్యంలో ఆడిన 18 టెస్ట్ మ్యాచ్‌లలో భారత్ కేవలం 7 విజయాలు, 9 ఓటములు నమోదు చేసింది. ప్రస్తుతం సౌతాఫ్రికా సిరీస్‌లో కూడా దాదాపు ఓటమి అంచున ఉంది. ఈ వరుస ఓటములకు కారణం సరైన ఆటగాళ్ల ఎంపిక లేకపోవడం, గందరగోళమైన వ్యూహాలు, బ్యాట్స్‌మెన్ల దూకుడు ఆట అని విమర్శకులు ఆరోపిస్తున్నారు. స్వదేశంలో, విదేశాల్లో జట్టు పదేపదే తక్కువ స్కోర్‌లకే ఆలౌట్ అవ్వడం, అలాగే స్థిరమైన ఫలితాలు రాకపోవడం గంభీర్ కోచింగ్ సామర్థ్యంపై సందేహాలను పెంచుతున్నాయి. టెస్ట్ క్రికెట్‌లో గంభీర్ రికార్డు అంత బాగోలేకపోయినా, వన్డే, టీ20 ఫార్మాట్‌లో మాత్రం అతని కోచింగ్ అద్భుతంగా పనిచేసింది. అతని ఆధ్వర్యంలో భారత్ కేవలం తొమ్మిది నెలల వ్యవధిలో ఛాంపియన్స్ ట్రోఫీ, ఆసియా కప్ టైటిళ్లను గెలుచుకుంది. ఈ టైటిల్ విజయాలు, టెస్ట్ వైఫల్యాలపై వచ్చిన విమర్శలను కొంతవరకు తగ్గించాయి. ఓటమి అంచున ఉంది. ఈ వరుస ఓటములకు కారణం సరైన ఆటగాళ్ల ఎంపిక లేకపోవడం, గందరగోళమైన వ్యూహాలు, బ్యాట్స్‌మెన్ల దూకుడు ఆట అని విమర్శకులు ఆరోపిస్తున్నారు. స్వదేశంలో, విదేశాల్లో జట్టు పదేపదే తక్కువ స్కోర్‌లకే ఆలౌట్ అవ్వడం, అలాగే స్థిరమైన ఫలితాలు రాకపోవడం గంభీర్ కోచింగ్ సామర్థ్యంపై సందేహాలను పెంచుతున్నాయి. టెస్ట్ క్రికెట్‌లో గంభీర్ రికార్డు అంత బాగోలేకపోయినా, వన్డే, టీ20 ఫార్మాట్‌లో మాత్రం అతని కోచింగ్ అద్భుతంగా పనిచేసింది. అతని ఆధ్వర్యంలో భారత్ కేవలం తొమ్మిది నెలల వ్యవధిలో ఛాంపియన్స్ ట్రోఫీ, ఆసియా కప్ టైటిళ్లను గెలుచుకుంది. ఈ టైటిల్ విజయాలు, టెస్ట్ వైఫల్యాలపై వచ్చిన విమర్శలను కొంతవరకు తగ్గించాయి.

# పెళ్లిని వాయిదా వేసింది స్మృతి మంధాన కాదంట.. ఎవరో తెలుసా?




టీం ఇండియా స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన వివాహం తన తండ్రి అనారోగ్యం కారణంగా వాయిదా పడిన సంగతి తెలిసిందే. వివాహం రద్దు అయిన తర్వాత, కాబోయే భర్త పలాష్ ముచ్చల్ తల్లి ఒక కీలక విషయాన్ని వెల్లడించింది. స్టార్ క్రికెటర్ స్మృతి మంధాన, సంగీతకారుడు పలాష్ ముచ్చల్ వివాహం వాయిదా పడినప్పటి నుంచి కొత్త విషయాలు వెల్లడవుతున్నాయి. సోషల్ మీడియాలో కూడా అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మొదట్లో, స్మృతి మంధాన తండ్రి ఆరోగ్యం పెళ్లి రోజున క్షీణించిందని, ఆయనకు గుండెపోటు వచ్చిందని, ఆ తర్వాత ఆయన ఆసుపత్రిలో చేరారని వార్తలు వచ్చాయి. ఆ తర్వాత, తన తండ్రి ఆరోగ్యం కారణంగా స్మృతి మంధాన వివాహాన్ని వాయిదా వేయాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడైంది. ఇప్పుడు, ఈ కథలో కొత్త మలుపు వచ్చింది. సంగీతకారుడు పలాష్ ముచ్చల్ తల్లి వివాహాన్ని వాయిదా వేసింది స్మృతి కాదని, తన కొడుకు అని వెల్లడించి షాకిచ్చింది. దీని వెనుక ఉన్న ప్రధాన కారణాన్ని ఆమె వివరించింది. పలాష్ తల్లి కూడా పలాష్ స్మృతి కంటే క్రికెటర్ తండ్రికి దగ్గరగా ఉండేవాడని పేర్కొంది. పెళ్లి వాయిదా వేసింది పలాష్, స్మృతి కాదు..ఒక ఇంటర్వ్యూలో, పలాష్ తల్లి అమిత ముచ్చల్, తన కొడుకు, స్మృతి తండ్రి చాలా సన్నిహితంగా ఉండేవారని వివరించింది. అందువల్ల, స్మృతి తండ్రిని అంబులెన్స్‌లో ఆసుపత్రికి తీసుకెళ్లిన వెంటనే, పలాష్ వివాహ ఆచారాలు, ఇతర ఆచారాలను ఆపాలని నిర్ణయించుకున్నాడని తెలిపింది. ఇవి కూడా చదవండిపలాష్ తల్లి మాట్లాడుతూ, "పలాష్ మామ (స్మృతి తండ్రి) తో చాలా అనుబంధం కలిగి ఉన్నాడు. స్మృతి కంటే చాలా క్లోజ్ గా ఉండేవాడు. అతని ఆరోగ్యం క్షీణించినప్పుడు, మామ కోలుకునే వరకు పెళ్లిని వాయిదా వేయాలని పలాష్ స్మృతి కంటే ముందే నిర్ణయించుకున్నాడు" అంటూ తెలిపింది. పలాష్ సోదరి ఏమి చెప్పిందంటే? స్మృతి మంధానతో తన సోదరుడి వివాహం వాయిదా పడిన తర్వాత, ప్రముఖ గాయని పాలక్ ముచ్చల్ తన మౌనాన్ని వీడి ఇన్‌స్టాగ్రామ్‌లో పూర్తి నిజాన్ని పంచుకుంది. స్మృతి తండ్రి అనారోగ్యం కారణంగా, స్మృతి, పలాష్ వివాహం వాయిదా పడినట్లు చెప్పుకొచ్చింది. ఈ సున్నితమైన సమయంలో ప్రతి ఒక్కరూ కుటుంబాల గోప్యతను గౌరవించాలని మేము అభ్యర్థిస్తున్నాం అంటూ రాసుకొచ్చింది.¯ ఎళ్లిని వాయిదా వేసింది స్మృతి మంధాన కాదంట.. ఎవరో తెలుసా? స్టార్ క్రికెటర్ స్మృతి మంధాన, సంగీతకారుడు పలాష్ ముచ్చల్ వివాహం వాయిదా పడినప్పటి నుంచి కొత్త విషయాలు వెల్లడవుతున్నాయి. సోషల్ మీడియాలో కూడా అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మొదట్లో, స్మృతి మంధాన తండ్రి ఆరోగ్యం పెళ్లి రోజున క్షీణించిందని, ఆయనకు గుండెపోటు వచ్చిందని, ఆ తర్వాత ఆయన ఆసుపత్రిలో చేరారని వార్తలు వచ్చాయి. ఆ తర్వాత, తన తండ్రి ఆరోగ్యం కారణంగా స్మృతి మంధాన వివాహాన్ని వాయిదా వేయాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడైంది. ఇప్పుడు, ఈ కథలో కొత్త మలుపు వచ్చింది. సంగీతకారుడు పలాష్ ముచ్చల్ తల్లి వివాహాన్ని వాయిదా వేసింది స్మృతి కాదని, తన కొడుకు అని వెల్లడించి షాకిచ్చింది. దీని వెనుక ఉన్న ప్రధాన కారణాన్ని ఆమె వివరించింది. పలాష్ తల్లి కూడా పలాష్ స్మృతి కంటే క్రికెటర్ తండ్రికి దగ్గరగా ఉండేవాడని పేర్కొంది. పెళ్లి వాయిదా వేసింది పలాష్, స్మృతి కాదు..ఒక ఇంటర్వ్యూలో, పలాష్ తల్లి అమిత ముచ్చల్, తన కొడుకు, స్మృతి తండ్రి చాలా సన్నిహితంగా ఉండేవారని వివరించింది. అందువల్ల, స్మృతి తండ్రిని అంబులెన్స్‌లో ఆసుపత్రికి తీసుకెళ్లిన వెంటనే, పలాష్ వివాహ ఆచారాలు, ఇతర ఆచారాలను ఆపాలని నిర్ణయించుకున్నాడని తెలిపింది. ఏకంగా 89 మంది ప్లేయర్లకు ఇచ్చిపడేసిన వైభవ్ సూర్యవంశీ.. అదేంటంటే.?పలాష్ తల్లి మాట్లాడుతూ, "పలాష్ మామ (స్మృతి తండ్రి) తో చాలా అనుబంధం కలిగి ఉన్నాడు. స్మృతి కంటే చాలా క్లోజ్ గా ఉండేవాడు. అతని ఆరోగ్యం క్షీణించినప్పుడు, మామ కోలుకునే వరకు పెళ్లిని వాయిదా వేయాలని పలాష్ స్మృతి కంటే ముందే నిర్ణయించుకున్నాడు" అంటూ తెలిపింది. పలాష్ సోదరి ఏమి చెప్పిందంటే?స్మృతి మంధానతో తన సోదరుడి వివాహం వాయిదా పడిన తర్వాత, ప్రముఖ గాయని పాలక్ ముచ్చల్ తన మౌనాన్ని వీడి ఇన్‌స్టాగ్రామ్‌లో పూర్తి నిజాన్ని పంచుకుంది. స్మృతి తండ్రి అనారోగ్యం కారణంగా, స్మృతి, పలాష్ వివాహం వాయిదా పడినట్లు చెప్పుకొచ్చింది. ఈ సున్నితమైన సమయంలో ప్రతి ఒక్కరూ కుటుంబాల గోప్యతను గౌరవించాలని మేము అభ్యర్థిస్తున్నాం అంటూ రాసుకొచ్చింది.

# ధోని అడ్డాలో రోహిత్, కోహ్లీ విధ్వంసం మాములుగా లేదుగా.. అసలు మ్యాటర్ తెలిస్తే షాకే



భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ నవంబర్ 30న ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ రాంచీలోని అంతర్జాతీయ స్టేడియంలో జరుగుతుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ చాలా కాలం తర్వాత భారతదేశంలో వన్డే మ్యాచ్ ఆడనున్నారు. ధోని అడ్డాలో రోహిత్, కోహ్లీ విధ్వంసం మాములుగా లేదుగా.. అసలు మ్యాటర్ తెలిస్తే షాకే మహేంద్ర సింగ్ ధోని స్వస్థలం రాంచీలో మరోసారి క్రికెట్ ఉత్సాహం కనిపించనుంది. దాదాపు మూడు సంవత్సరాల తర్వాత, నవంబర్ 30 న %జీూజాూ% అంతర్జాతీయ స్టేడియంలో భారత్ %-% దక్షిణాఫ్రికా వన్డే మ్యాచ్ జరగనుంది. ఉత్సాహం ఎంతగా ఉందంటే, చలికాలపు రాత్రి కూడా, వేలాది మంది క్రికెట్ అభిమానులు అర్ధరాత్రి నుంచే స్టేడియం వెలుపల వరుసలో క్యూ కట్టారు. జాకెట్లు , మఫ్లర్లు, టోపీలు, దుప్పట్లు ధరించి ఉదయం 9 గంటలకు కౌంటర్లు తెరిచిన వెంటనే తమ అభిమాన భారత స్టార్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆటను ప్రత్యక్ష ప్రసారంలో చూసే అవకాశం లభిస్తుందని ఆశించి టిక్కెట్లు కొనుగోలు చేశారు. రాత్రి 12 గంటల నుంచే టిక్కెట్ల కోసం క్యూ.. స్టేడియంలో జరిగే ఈ అంతర్జాతీయ మ్యాచ్ కోసం, %జీూజాూ% స్టేడియం వెలుపల ఉన్న 6 టికెట్ కౌంటర్ల నుంచి ఈరోజు, అంటే నవంబర్ 25న ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 3:00 గంటల వరకు ఆఫ్‌లైన్ టిక్కెట్లను విక్రయించారు. అయితే, క్రికెట్ పట్ల ఉన్న క్రేజ్ ఎంతగా ఉందంటే, అభిమానులు అర్ధరాత్రి 12:00 గంటల నుంచే స్టేడియం వెలుపల ఉన్న టికెట్ కౌంటర్ లైన్‌ను ముందు క్యూ నిలిచారు. ఈ మ్యాచ్ టిక్కెట్ ధరలు రూ .1200 నుంచి రూ .12,000 వరకు ఉన్నాయి. వివిధ విభాగాల దిగువ, ఎగువ శ్రేణికి వేర్వేరు ధరలు నిర్ణయించారు. ఇంకా, ఆతిథ్యాన్ని బట్టి టికెట్ ధరలు మారుతూ ఉంటాయి. ఆఫ్‌లైన్ టికెటింగ్ కోసం ఆరు కౌంటర్లు ఏర్పాటు చేశారు. రెండు కౌంటర్లలో, ఆన్‌లైన్‌లో టిక్కెట్లు కొనుగోలు చేసిన వారికి రసీదులు చూపించిన తర్వాత ఆఫ్‌లైన్ టిక్కెట్లు జారీ చేయనున్నారు. ఒక కౌంటర్ మహిళలకు రిజర్వు చేశారు. ప్రతి వ్యక్తికి గరిష్టంగా రెండు టిక్కెట్లు అందుబాటులో ఉన్నాయి. ఆధార్ కార్డును తప్పనిసరిగా సమర్పించాలి. ఇంకా, టిక్‌టాక్ బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించడానికి, అభిమానులు టికెట్ కౌంటర్లలో టిక్కెట్లను క్రమబద్ధంగా అందుకునేలా చూసు కోవడానికి పెద్ద సంఖ్యలో భద్రతా దళాలను మోహరించారు. ఇవి కూడా చదవండిఏకంగా 89 మంది ప్లేయర్లకు ఇచ్చిపడేసిన వైభవ్ సూర్యవంశీ.. అదేంటంటే.? మొదటి బ్యాచ్‌లో ఐదుగురు ఆటగాళ్ళు రాంచీకి.. ఈరోజు ఐదుగురు భారత ఆటగాళ్ళు రాంచీకి చేరుకుంటారు. ఇందులో రుతురాజ్ గైక్వాడ్, హర్షిత్ రాణా, తిలక్ వర్మ, ప్రసిద్ధ్ కృష్ణ, అర్ష్దీప్ సింగ్ ఉన్నారు. భారత జట్టులోని మిగిలిన సభ్యులు, దక్షిణాఫ్రికా జట్టు నవంబర్ 27న గౌహతి నుంచి రాంచీకి చేరుకుంటారు. ఆటగాళ్ళు రాంచీలోని బిర్సా ముండా విమానాశ్రయం నుంచి బయలుదేరి నేరుగా రాడిసన్ బ్లూ హోటల్‌కు వెళతారు. అక్కడ వారు నవంబర్ 28, 29 తేదీలలో %జీూజాూ% అంతర్జాతీయ స్టేడియంలో బస చేసి ప్రాక్టీస్ చేస్తారు. భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ నవంబర్ 30న ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ రాంచీలోని అంతర్జాతీయ స్టేడియంలో జరుగుతుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ చాలా కాలం తర్వాత భారతదేశంలో వన్డే మ్యాచ్ ఆడనున్నారు. ధోని అడ్డాలో రోహిత్, కోహ్లీ విధ్వంసం మాములుగా లేదుగా.. అసలు మ్యాటర్ తెలిస్తే షాకే మహేంద్ర సింగ్ ధోని స్వస్థలం రాంచీలో మరోసారి క్రికెట్ ఉత్సాహం కనిపించనుంది. దాదాపు మూడు సంవత్సరాల తర్వాత, నవంబర్ 30 న %జీూజాూ% అంతర్జాతీయ స్టేడియంలో భారత్ %-% దక్షిణాఫ్రికా వన్డే మ్యాచ్ జరగనుంది. ఉత్సాహం ఎంతగా ఉందంటే, చలికాలపు రాత్రి కూడా, వేలాది మంది క్రికెట్ అభిమానులు అర్ధరాత్రి నుంచే స్టేడియం వెలుపల వరుసలో క్యూ కట్టారు. జాకెట్లు , మఫ్లర్లు, టోపీలు, దుప్పట్లు ధరించి ఉదయం 9 గంటలకు కౌంటర్లు తెరిచిన వెంటనే తమ అభిమాన భారత స్టార్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆటను ప్రత్యక్ష ప్రసారంలో చూసే అవకాశం లభిస్తుందని ఆశించి టిక్కెట్లు కొనుగోలు చేశారు. రాత్రి 12 గంటల నుంచే టిక్కెట్ల కోసం క్యూ.. స్టేడియంలో జరిగే ఈ అంతర్జాతీయ మ్యాచ్ కోసం, స్టేడియం వెలుపల ఉన్న 6 టికెట్ కౌంటర్ల నుంచి ఈరోజు, అంటే నవంబర్ 25న ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 3:00 గంటల వరకు ఆఫ్‌లైన్ టిక్కెట్లను విక్రయించారు. అయితే, క్రికెట్ పట్ల ఉన్న క్రేజ్ ఎంతగా ఉందంటే, అభిమానులు అర్ధరాత్రి 12:00 గంటల నుంచే స్టేడియం వెలుపల ఉన్న టికెట్ కౌంటర్ లైన్‌ను ముందు క్యూ నిలిచారు. ఈ మ్యాచ్ టిక్కెట్ ధరలు రూ .1200 నుంచి రూ .12,000 వరకు ఉన్నాయి. వివిధ విభాగాల దిగువ, ఎగువ శ్రేణికి వేర్వేరు ధరలు నిర్ణయించారు. ఇంకా, ఆతిథ్యాన్ని బట్టి టికెట్ ధరలు మారుతూ ఉంటాయి. ఆఫ్‌లైన్ టికెటింగ్ కోసం ఆరు కౌంటర్లు ఏర్పాటు చేశారు. రెండు కౌంటర్లలో, ఆన్‌లైన్‌లో టిక్కెట్లు కొనుగోలు చేసిన వారికి రసీదులు చూపించిన తర్వాత ఆఫ్‌లైన్ టిక్కెట్లు జారీ చేయనున్నారు. ఒక కౌంటర్ మహిళలకు రిజర్వు చేశారు. ప్రతి వ్యక్తికి గరిష్టంగా రెండు టిక్కెట్లు అందుబాటులో ఉన్నాయి. ఆధార్ కార్డును తప్పనిసరిగా సమర్పించాలి. ఇంకా, టిక్‌టాక్ బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించడానికి, అభిమానులు టికెట్ కౌంటర్లలో టిక్కెట్లను క్రమబద్ధంగా అందుకునేలా చూసుకోవడానికి పెద్ద సంఖ్యలో భద్రతా దళాలను మోహరిం చారు. ఇవి కూడా చదవండిఏకంగా 89 మంది ప్లేయర్లకు ఇచ్చిపడేసిన వైభవ్ సూర్యవంశీ.. అదేంటంటే.? మొదటి బ్యాచ్‌లో ఐదుగురు ఆటగాళ్ళు రాంచీకి.. ఈరోజు ఐదుగురు భారత ఆటగాళ్ళు రాంచీకి చేరుకుంటారు. ఇందులో రుతురాజ్ గైక్వాడ్, హర్షిత్ రాణా, తిలక్ వర్మ, ప్రసిద్ధ్ కృష్ణ, అర్ష్దీప్ సింగ్ ఉన్నారు. భారత జట్టులోని మిగిలిన సభ్యులు, దక్షిణాఫ్రికా జట్టు నవంబర్ 27న గౌహతి నుంచి రాంచీకి చేరుకుంటారు. ఆటగాళ్ళు రాంచీలోని బిర్సా ముండా విమానాశ్రయం నుంచి బయలుదేరి నేరుగా రాడిసన్ బ్లూ హోటల్‌కు వెళతారు. అక్కడ వారు నవంబర్ 28, 29 తేదీలలో %జీూజాూ% అంతర్జాతీయ స్టేడియంలో బస చేసి ప్రాక్టీస్ చేస్తారు.

# టీమిండియా బ్యాటింగ్ సంక్షోభం..టెస్ట్ జట్టుకు సంజీవనిలా మారబోతున్న నలుగురు యంగ్ ప్లేయర్స్


భారత టెస్ట్ క్రికెట్ జట్టు బ్యాటింగ్ ప్రదర్శన ప్రస్తుతం తీవ్ర విమర్శల పాలవుతోంది. సొంత గడ్డపై న్యూజిలాండ్‌తో 3-0 తేడాతో ఓడిపోవడం, సౌతాఫ్రికా పై కేవలం 124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కూడా ఛేదించలేక ఇబ్బంది పడటం వంటి సంఘటనలు జట్టు పరిస్థితిని తెలియజేస్తున్నాయి. ఇలాంటి సమయంలో అసలు టీమిండియా బ్యాటింగ్‌కు కొత్త ఎనర్జీ ఎవరు ఇవ్వగలరు అనే ప్రశ్న తలెత్తుతోంది. భారత టెస్ట్ క్రికెట్ జట్టు బ్యాటింగ్ ప్రదర్శన ప్రస్తుతం తీవ్ర విమర్శల పాలవుతోంది. సొంత గడ్డపై న్యూజిలాండ్‌తో 3-0 తేడాతో ఓడిపోవడం, సౌతాఫ్రికా పై కేవలం 124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కూడా ఛేదించలేక ఇబ్బంది పడటం వంటి సంఘటనలు జట్టు పరిస్థితిని తెలియజేస్తున్నాయి. ఇలాంటి సమయంలో అసలు టీమిండియా బ్యాటింగ్‌కు కొత్త ఎనర్జీ ఎవరు ఇవ్వగలరు అనే ప్రశ్న తలెత్తుతోంది. దేశవాళీ క్రికెట్‌పై దృష్టి సారిస్తే అనేకమంది యువ ఆటగాళ్లు నిలకడగా భారీ పరుగులు చేస్తూ సెలెక్టర్ల దృష్టిని ఆకర్షిస్తున్నారు. ఈ ఆటగాళ్లు కేవలం స్పిన్నర్లను మాత్రమే కాదు, వేగవంతమైన పేస్ బౌలింగ్‌ను కూడా తమ అద్భుతమైన టెక్నిక్, సహనంతో



ఎదుర్కోగలరు. ఈ యువకులకు అవకాశం ఇస్తే, టీమిండియా బ్యాటింగ్ లైనప్‌కు కొత్త బలం చేకూరుతుంది. టెస్ట్ జట్టులో మార్పు తీసుకురాగల నలుగురు ముఖ్యమైన ఆటగాళ్లు ఎవరో తెలుసుకుందాం 1. రవిచంద్రన్ స్మరణ్ కేవలం 22 సంవత్సరాల వయసులోనే రవిచంద్రన్ స్మరణ్ దేశవాళీ క్రికెట్‌లో పెద్ద పేరు సంపాదించుకున్నాడు. 2024 లో తన ప్రయాణాన్ని మొదలుపెట్టిన ఈ ఆటగాడు కేవలం 19 ఇన్నింగ్స్‌లలో 1179 పరుగులు చేశాడు. అతని బ్యాటింగ్ సగటు 78 కంటే ఎక్కువ ఉంది. అంటే అతను క్రీజ్‌లో ఎక్కువ సేపు నిలబడి ఆడగలడని అర్థం.

ఇప్పటివరకు నాలుగు సెంచరీలు, మూడు హాఫ్ సెంచరీలు నమోదు చేసుకున్నాడు. నాల్గవ స్థానంలో అతని బలమైన బ్యాటింగ్ టీమిండియా మిడిల్ ఆర్డర్‌కు పెద్ద ఉపశమనం ఇవ్వగలదు. 2. యశ్ ధుల్ అండర్-19 ప్రపంచ కప్‌ను భారత్‌కు అందించిన కెప్టెన్ యశ్ ధుల్ ఇప్పుడు దేశవాళీ క్రికెట్‌లోనూ తనదైన ముద్ర వేస్తున్నాడు. అతను ఇప్పటివరకు

# జమ్మూకశ్మీర్ రీ-ఆర్గనైజేషన్ బిల్లు.. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఎన్నికలు సాధ్యమేనా?



**మొన్న కేంద్ర హెూం శాఖామాత్యులు అమిత్ షా లోక్‌సభలో ఒక బిల్లును ప్రవేశ పెట్టారు. అదే జమ్మూకశ్మీర్ రీ-ఆర్గనైజేషన్ బిల్లు. నరేంద్ర మోదీ ప్రభుత్వం 2019లో రాజ్యాంగంలో 370 ప్రకరణం రద్దుచేసి దాని కింద పొందుపరిచిన జమ్మూకశ్మీర్ రాష్ట్రానికి ఉన్న ప్రత్యేక హెూదాను తొలగించింది. ఆ సందర్భంగా ఆ రాష్ట్రాన్ని జమ్మూకశ్మీర్, లద్దాఖ్ అని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించిన విషయం తెలిసిందే. అప్పటినుంచి ఆ ప్రాంతాలు లెఫ్టినెంట్ గవర్నర్ పరిపాలనలో ఉన్నాయి. ఆ తర్వాత అక్కడ ప్రజాస్వామ్య ప్రక్రియను పునరుద్ధరించే దిశగా మొన్న రీ-ఆర్గనైజేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టారు. అంటే అక్కడ చట్టసభలను ఏర్పాటు చేయాలని ఆ బిల్లు ఉద్దేశం. అది హర్షణీయమైన చర్యగానే చూడాలి. అయితే ఆ బిల్లులో పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లో కూడా ఎన్నికలు జరపాలన్న అంశాన్ని చేర్చడం చర్చనీయాంశమైంది.**

ఇక్కడ క్లుప్తంగా చరిత్ర గురించి చెప్పాలి. మనకు బ్రిటిష్ వారు స్వాతంత్ర్యం ప్రకటించినప్పుడు రాజవంశీకుల అధీనంలో ఉన్న సంస్థానాల విషయం ఏమీ తేల్చకుండా వారి ఇష్టానికి వదిలేసింది. అంటే ఈ సంస్థానాలు స్వతంత్రంగా ఉండవచ్చు లేదా భారత్‌లో కానీ పాకిస్థాన్‌లో కానీ చేరవచ్చు. ఉదాహరణకు హైదరాబాద్ కేంద్రంగా ఉన్న నిజాం పాకిస్థాన్‌లో చేరాలనుకున్నాడు. అది చారిత్రక సత్యం. అలాగే జమ్మూకశ్మీర్ అనేది మహారాజ హరిసింగ్ ఆధీనంలో ఉన్నది స్వాతంత్ర్యం వచ్చేనాటికి. హరిసింగ్ స్వతంత్రంగానే ఉంటాను గానీ ఏ దేశంలోనూ చేరను అని తీర్మానించుకున్నారు. అయితే అక్కడ ముస్లింలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలు తిరుగుబాటు చేశాయి హరిసింగ్‌కు వ్యతిరేకంగా. అప్పుడు ఆయన భారత ప్రభుత్వ సహాయాన్ని అర్థించాడు. భారత ప్రభుత్వం సహాయం కావాలంటే ఆయనను భారతదేశంలో చేరమని ప్రతిపాదించింది అప్పటి ప్రభుత్వం.

ఆ సూచన మేరకు హరిసింగ్ భారతదేశ సార్వభౌమత్వాన్ని అంగీకరిస్తూ ఒక ఒప్పందం చేసుకున్నారు. ఆ ఒప్పందం ప్రకారం రక్షణ, విదేశీ వ్యవహారాలు, సమాచారం వంటి అంశాల మీద అధికారాలు భారత ప్రభుత్వానికి బదలాయించడం జరిగింది. అయితే ఆ రాష్ట్రానికి ఒక ప్రత్యేక స్థానాన్నిచ్చింది భారత ప్రభుత్వం. అక్కడ ఆ రాష్ట్రానికి చెందని భారతీయులు ఆస్తి కొనుగోలు చేసే అవకాశం లేదు. వారికొక రాజ్యాంగం, ఒక జెండా గట్రా ఉండేలా చేసింది ఆ ఒప్పందం కిందనే. క్రమేపీ జమ్మూకశ్మీర్ భారత భూ భాగంలో విడదీయరాని విధంగా కలిసిపోయింది. అయితే మహారాజు హరిసింగ్ మీద జరిగిన తిరుగుబాటు సందర్భంగా జమ్మూకశ్మీర్‌లోని కొంత భూ భాగం పాకిస్థాన్ ఆక్రమణలోకి వెళ్లింది. అదే ప్రస్తుతం పాక్ ఆక్రమిత కశ్మీర్‌గా గుర్తింపు పొందిన ప్రాంతం. ఇది పాకిస్థాన్ ఆధీనంలో ఉన్నదనేది ఎవరూ కాదనలేని వాస్తవం. కానీ, మనం మాత్రం అది భారత భూ భాగమే అని అంటున్నాం.

పాక్ ఆక్రమిత కశ్మీర్, భారత ఆధీనంలోని కశ్మీర్ భూ భాగాల మధ్య ఉన్నదాన్ని వాస్తవ ఆధీన రేఖగా పిలుస్తారు. ఆ వాస్తవ ఆధీనరేఖ దాటి మనం అటు వెళ్లం, వాళ్లు ఇటు రారు. ఆ రేఖను దాటి అవతలికి వెళ్లి పాకిస్థాన్ సైన్యానికి బందీగా చిక్కిన అభినందన్ వర్ధమాన్ అనే భారత వాయుసేన పైలెట్ పేరు నేడు ఎంతమందికి గుర్తుందో కానీ, ఆనాడు దేశం అంతా కూడా వర్ధమాన్ సురక్షితంగా స్వదేశం రావాలని ప్రార్థించారు. మన ప్రార్థనలు ఫలించి ఆయన క్షేమంగా తిరిగివచ్చారు. మళ్లీ చెక్కుచెదరని, మొక్కవోని స్థయిర్యంతో ఆయన వాయుసేన విధుల్లో చేరారు. యావత్ దేశం హమ్మయ్య అని ఊపిరి పీల్చుకున్నది. ఈ రేఖకు అటూ ఇటు ఇరుసైన్యాలు మోహరించి ఉంటాయి.


కేంద్రం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లు ప్రకారం.. జమ్మూకశ్మీర్‌కు అసెంబ్లీ సీట్ల పునర్విభజనతో పాటు, పాక్ ఆక్రమిత కశ్మీర్ ప్రాంతానికి కూడా కొన్ని సీట్లు కేటాయించారు. అది భారత భూభాగమే కావున అక్కడ కూడా ఎన్నికలు జరుపుతామని కేంద్రం అంటున్నది. మన ఆధీనంలో లేని ప్రాంతంలో మనం ఎలా ఎన్నికలు జరుపుతామనేదే ఇప్పుడు చర్చనీయాంశమైంది. కొద్దిరోజుల్లో పార్లమెంటుకు ఎన్నికలు జరుగనున్న తరుణంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పాక్ ఆక్రమిత కశ్మీర్లో ఎన్నికలు జరుపుతామని పార్లమెంటులో ప్రకటించటం ఇరుదేశాల మధ్య కొత్త వివాదాన్ని లేవనెత్తే ప్రయత్నంగా చూస్తున్నారు విశ్లేషకులు. మనకు హక్కున్నప్పటికీ మన ఆధీనంలో లేని దాన్ని తిరిగి పొందాలంటే దౌర్జన్యంగా లాక్కోవాలి. అలా చేస్తే అవతలి వారు ఊరుకోరు కదా? అందువల్లనే తగాదాలు వస్తుంటాయి. రెండు సైన్యాల మధ్య తగాదా అంటే యుద్ధమే అనుకోవాలి కదా! అణ్వాయుధాలు కలిగి యుద్ధం చేసిన చరిత్ర ఉన్న ఇరుదేశాల మధ్య ఘర్షణ అంటే అది రెండువైపులా అలజడి, ఆందోళన కలిగించే అంశం అనటంలో సందేహం లేదు.

పాక్ ఆక్రమిత కశ్మీర్ మహారాజు హరిసింగ్ రాజ్యంలోని అంతర్భాగమే. అది తిరుగుబాటు ద్వారా పాకిస్థాన్ ఆధీనంలో ఉందిగానీ హరిసింగ్‌తో జరిగిన ఒప్పందం ప్రకారం ఆ ప్రాంతం మనదే అన్నది మన వాదన. వాదన ఎలా ఉన్నప్పటికీ వాస్తవంగా అది మన ఆధీనంలో లేదు. ప్రతిపాదిత అసెంబ్లీలో ఆ ప్రాంతానికి కూడా కొన్ని సీట్లు కేటాయించటం వరకు సరే. ఆ ప్రాంతం మనది కాబట్టి అక్కడ కొన్ని సీట్లు కేటాయించటం సమంజసమే. అట్లా చెయ్యకపోతే దానిమీద మనం హక్కును వదులుకున్నట్టుగానే భావించే ప్రమాదం ఉన్నది. కశ్మీర్‌లో ఎన్నికలు జరిగినా, ఆ సీట్లు అలాగే ఖాళీగా ఉంటాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌కు కేటాయించిన సీట్లు అలాగే ఖాళీగా ఉంటాయి. అత్తారింటికి దారేదిలో సునందకు చెందిన షేర్లూ కుర్చీ అలాగే ఎవరూ కూర్చోకుండా ఖాళీగా ఉంచినట్టు. ఏదో ఒకరోజు తిరిగి రాకపోతుందా అన్న ఆశ ఉంది అక్కడ. మనం కూడా సెంటిమెంటల్‌గా ఆ సీట్లను ఖాళీగా ఉంచటం వరకు ఓకే. మనది కాబట్టి మన ఆధీనంలో లేకపోయినా అక్కడికి పోయి ఎన్నికలు జరుపుతామనుకోవటంలో సెంటిమెంటల్ అంశం కాస్తా మెంటల్ అంశంగా మారి లేనిపోని అనర్థాలకు దారితీసే ప్రమాదం ఉన్న విషయాన్ని మనం మరువరాదు!

ఎందుకంటే పాకిస్థాన్ ఆధీనంలో ఉన్న భూ భాగంలో మనం ఏ విధంగా ఎన్నికలు జరుపుతాం?ఆ భూమి మనదే అనటం ఒక ఎత్తు. అక్కడికి పోవాలనుకోవటం మరో ఎత్తు. అక్కడికి పోయే అవకాశం లేకపోయినా అక్కడ కూడా ఎన్నికలు జరుపుతామనటం ఉత్తర కుమార ప్రగల్భాలు అనుకోవాలి. ప్రగల్భాలతో సరిపెడితే సరే. అంతవరకూ ఏ ఇబ్బంది లేదు. కానీ పార్లమెంటుకు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, ఎన్నికల సమయానికి ప్రభుత్వానికి సాధించామని చెప్పుకోవటానికి ఏ అంశమూ లేక ఏదో చేశామని చూయించుకోవటానికి ఏదైనా సాహసానికి దిగితే అది ఇరుదేశాల మధ్య తీవ్ర సమస్యగా పరిణమించే ప్రమాదం ఉన్నది. ఇదే విజ్ఞులను, విశ్లేషకులను, పరిశీలకులను భయపెడుతున్నది.

అంతర్గత విషయాలను విదేశీ వ్యవహారాలు ప్రభావితం చెయ్యటమనేది ప్రజాస్వామ్య ప్రభుత్వాలకు కొత్తేమీ కాదు. 1971లో పాకిస్థాన్ యుద్ధం చేసి బంగ్లాదేశ్ ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన తర్వాత మన పార్లమెంటుకు జరిగిన ఎన్నికల్లో ఆ సంఘటన ప్రభావం చాలా ఉన్నది. అప్పటి ప్రధాని ఇందిరాగాంధీని అపరకాళితో పోల్చింది యావత్ భారతదేశం. నేటి బీజేపీ ప్రభుత్వానికి ఇప్పటిదాకా అంశం ఏదీ లేదు ప్రజలకు చూయించుకోవటానికి.

బీజేపీకి ఉన్న అంశాలన్నీ అనుత్పాదక అంశాలే. అయోధ్యలో మందిర నిర్మాణం కానీ, నూతన పార్లమెంటు భవన నిర్మాణం కానీ, 370 అధికరణం రద్దు గానీ, చంద్రయాన్-3 విజయం కానీ ప్రజల జీవితాన్ని ప్రభావితం చేసే ఉత్పాదక అంశాలు కావు. భావోద్వేగ అంశాలే కానీ, దేశ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచామని చెప్పుకోవటానికి పనికొచ్చే అంశాలు కాదు. అటువంటి సందర్భాల్లో భావోద్వేగాలు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడే అవకాశం ఉన్న అంశం ఇది. అందుకే ప్రజాభిప్రాయం స్థిరంగా నిలిచి ప్రభుత్వ ఆలోచనకు బ్రేకు వేసేదిగా ఉండాలి. ఇరు దేశాల మధ్య ఇప్పుడున్న సమస్యలు చాలు. కొత్త సమస్యలు అవసరం లేదు. రెండువైపులా ప్రజలు శాంతినే కోరుకుంటున్నారు. అమెరికా, ఇంగ్లాండ్ లాంటి దేశాల్లో నివసించే భారతీయులు, పాకిస్థానీయులు ఎంతో స్నేహపూర్వకంగా ఉంటారు. ఇద్దరి మధ్య సంబంధ



# రెండో గొంతు

మనదైనది ఏదో వ్యక్తం చేయడానికి మనదైన భాష ఒకటి ఉండాలనుకుంటాం. కానీ భాష చిత్రమైంది. ఒక్కోసారి అనుకున్న మాట వెంటనే తట్టదు. ఇంకో సందర్భంలో ఆ ఒక్కమాటకు పది మాటలు కనబడి గందరగోళ పరుస్తాయి. రెండు సందర్భాల్లోనూ మనిషి మూగ కావడం గమనార్హం. ఇదంతా భాష సమస్య కాదేమోబీ మన లోపలి భావానికి అనుగుణంగా భాష మనల్ని ఇలా ఒంటరిగా మాట తోడులేకుండా నిలబెట్టే స్థితిని కల్పిస్తుందేమో! భావం అనేది చాలా సంక్లిష్టమైంది కదా మరి! దాన్ని భాషలోకి తేవాలని అనుకున్నప్పుడు, ఎంతో తెలుసు అనుకున్నది కూడా, ఏ కొసను అందుకోవాలో తెలియక తికమక పరుస్తుంది. ఒక తేనెతుట్టె ఏదో లోపల కదిలినట్టయి గందరగోళం తలెత్తుతుంది. అనుకున్న వ్యక్తీకరణ గాడి తప్పుతుంది. భావాన్ని వ్యక్తపరచడానికి ఏ భాష అయితే కావాలో అదే అవరోధంగా మారడం తమాషా కదా! మరి దానికేమిటి దారి? సంజ్ఞలైతే పనికిరావు. కాబట్టి మళ్లీ భాషే దిక్కు. పోనీ, ఇంకేదో భాష అయితే? అందులో మనకు అంతగా ప్రవేశం లేనిదైతే? ఒక్కోమాటా వాక్యంగా పేర్చుకునేదైతే? నిజంగా అలా రాయడం సాధ్యమా? ప్రపంచ సాహిత్యంలో పేరెన్నికగన్న కొందరు రచయితలు 'తమది కాని' భాషలో సాహిత్యం సృజించారు. 1978లో బేస్‌బాల్ గేమ్ చూస్తున్నప్పుడు, ఆటగాడు బంతిని బలంగా కొట్టిన బ్యాట్ శబ్దం టోక్యో శివార్లలోని 'జింగు' స్టేడియం మొత్తం ప్రతిధ్వనించిన ఒకానొక క్షణాన ఇరవైల్లో ఉన్న హరూకీ మురకామీకి ఉన్నట్టుండి తానూ రాయగలనని అనిపించింది. ఆ క్షణం ఆయనలో ఏదో ఎల్లలు లేని సృజనావేశం తన్నుకొచ్చింది. దాన్ని అలాగే పోనీయకుండా కొన్ని నెలలు శ్రమించి, రాత్రుళ్లు కుస్తీపట్టి జపనీస్ భాషలో మొదటి నవల రాయడానికి ప్రయత్నించాడు. అంతా అయ్యాక చదివితే ఆయనకే నచ్చలేదు. దీనికి కారణం %--% తన మాతృభాషలో 'పశువుల కొట్టంలో పశువులు క్రిక్కిరిసినట్టుగా' ఆలోచనలు రొద పెట్టడమే! దీనివల్ల ఉక్కిరిబిక్కిరికి లోనయ్యాడు. 'ఒకరి భావాలను అలవోకగా ఒక క్రమంలో పెట్టడం గురించి మాట్లాడటం సులభమేగానీ, అలా చేయడం అంత సులభం కాదు. బొత్తిగా అప్పుడే రాయడం మొదలుపెట్టిన నా లాంటివాడికి అది మరింత కష్టం. కొత్తగా మళ్లీ ప్రారంభించడానికి, నేను చేయాల్సివచ్చిన మొదటి పని నా రాతప్రతుల కుప్పనూ, ఫౌంటెన్ పెన్ నూ వదిలించుకోవడం! అవి నా ముందు ఉన్నంతసేపూ నేనేదో 'సాహిత్యం' లాంటిదాన్ని రాస్తున్నట్టనిపించింది. వాటి స్థానంలోకి నా పాత అలవెటీ టైప్‌రైటర్‌ను అల్మారా లోంచి తెచ్చాను. తర్వాత, ఒక ప్రయోగం లాగా, నా నవల ప్రారంభాన్ని ఇంగ్లీష్‌లో రాయాలని నిర్ణయించుకున్నాను. ఎటూ ఏదైనా కొత్తగా ప్రయత్నించాలనుకున్నప్పుడు ఇలా ఎందుకు చేయకూడదనిపించింది?' అంటూ మురకామీ తాను తన జపనీస్‌ను కాదని ఆంగ్లంలో రాయడానికి పూనుకోవాల్సి వచ్చిన నేపథ్యం చెబుతాడు. అయితే, ఆంగ్లం ఆయనకేమీ మంచినీళ్ల ప్రాయం కాదు. ఈ భాష పరిమితి వల్ల సంక్లిష్ట వాక్యాలు రాయడం కుదరదు. ఆ ఉన్న కొద్దిపాటి పదసంపద, వ్యాకరణాలనే ప్రతిభావంతంగా ఉపయోగించుకోవాలి. 'మై కిచెన్ టేబుల్ ఫిక్షన్ ' ధోరణిగా వర్ణించే ఆయన రచనలు అలా మొదలయ్యాయి. ఈ ధోరణిలో వచ్చిన 'హియర్ ద విండ్ సింగ్' నవలిక మురకామీని అమాంతం పైకి ఎత్తేసింది. కృత్యాదిలోనే మురకామీ అవస్థ పడ్డాడు. కానీ ఝుంపా లాహిరిది ఇంకో కథ. లండన్ లో పుట్టి, అమెరికాలో పెరిగిన భారత(బాంగ్లా) సంతతి ఝుంపా 'ఇంటర్‌ప్రిటర్ ఆఫ్ మాలడీస్' నవలకు 'పులిట్జర్' గెలుచుకుంది. 'నేమ్‌సేక్'తో మరింత పేరొచ్చింది. ఉన్నట్టుండి తన నలభై ఐదేళ్ల వయసులో ఇటాలియన్ లో రాయాలని నిర్ణయించుకుంది. కొత్త భాషలో రాయడంలో ఒక స్వేచ్ఛ ఉంది అంటారామె. 'పర్ఫెక్టుగా ఉండనక్కరలేని స్వేచ్ఛ'. న్యూయార్క్‌లో కొన్ని ఇటాలియన్ పాఠాలు విన్న అనుభవం ఉంది. కానీ ఆ భాష కోసమే 2015లో ఆమె కుటుంబంతో సహా రోమ్‌కు వెళ్లి, కొన్నేళ్లు ఉండివచ్చింది. తర్వాత మూడు పుస్తకాలు ఇటాలియన్ లో వెలువరించింది. తర్వాత అవి ఆంగ్లంలోకి వచ్చాయి. సహజంగానే ఇటాలియన్ లో రాయడమేంటని చాలామందే ఆమెను ప్రశ్నించారు. ఒక్కొక్క పదం, వాక్యం ద్వారా వ్యక్తీకరణను కూడగట్టుకొని కొత్త లోకపు ద్వారంలోకి ప్రవేశించినట్టుగా అనుభూతి చెందానంటుంది. పాత, కొత్త ప్రపంచాల మధ్య అదొక సవాలు కూడా! 'ఇటాలియన్ భాష నా జీవితాన్నేమీ మార్చలేదుబీ అది నాకు రెండో జీవితాన్ని ఇచ్చిందిబీ మరో అదనపు జీవితం'. తన అసంబద్ధ రచన 'వెయిటింగ్ ఫర్ గోడో' ద్వారా ఖ్యాతినొందిన శామ్యూల్ బెకెట్ పుట్టుకతో ఐరిష్‌వాడు అయినప్పటికీ ఫ్రెంచ్‌ను తన రచనాభాషగా ఎంచుకున్నాడు. దానికి ఆయన చెప్పిన కారణాలు సాధారణంగా రచయితలు కోరుకునే లక్షణాలకు పూర్తి విరుద్ధమైనవి. తన మాతృభాషకు దూరం కావడం అనేది, ఒక ముసుగును చించుకోవడంతో సమానంగా చూశాడు. ఫ్రెంచ్‌లో (పరాయి భాష) మాత్రమే ఒక శైలి లేకుండా రాయడం సాధ్యమవుతుందన్నాడు. అలాగైతేనే తనకు తగిన వనరులు లేకుండా పోతాయన్నాడు. అందువల్లేనేమో, ఆయన ప్రసిద్ధ 'మినిమలిస్ట్' రచయిత కాగలిగాడు. వేర్వేరు కారణాల వల్ల తమ మాతృభాషలకు దూరమైన రచయితలు ఎందరో ఉన్నారు. పరిస్థితులు వారికి అలాంటి పరీక్ష పెట్టాయి. ఆ వేదన ఇక్కడ అప్రస్తుతం. కానీ భాష అనేదాన్ని ఒక అవరోధంగా పెట్టుకుని రాయాలనుకోవడం దానికదే ఒక సవాలు. ప్రాణవాయువును మరీ [illegible] పీల్చుకుండా పొదుపుగా వాడుకుంటూ బతికే యోగసాధన లాంటిది అది.

# రైలు ప్రయాణం మెరుగుపడేదెప్పుడు?




**సామాన్య ప్రజలు ప్రయాణించే ప్యాసింజర్ రైళ్లను రద్దుచేయడం, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో అన్ రిజర్వ్‌డ్ బోగీల సంఖ్య తక్కువగా ఉండటం వల్ల స్లీపర్ క్లోచ్‌లలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. బోగీలలో కెపాసిటీకి మించిన ప్రయాణికులు ఉండటం వలన టాయిలెట్ ఉపయోగం ఎక్కువ.**

**భారతీయ ఆర్థికవ్యవస్థకు రైల్వే విభాగం జీవనాడి వంటిది. ఏటా రైలు ప్రయాణికుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ దానికి తగ్గట్టుగా మౌలిక సదుపాయాల కల్పన పెరగటం లేదు. ప్రతి రోజూ లక్షలాది మంది ప్రయాణికులు తమ ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని ప్రయాణిస్తున్నారు. మెట్రో నగరాల్లో రైల్వే బ్రిడ్జిలు రద్దీగా ఉండి ప్లాట్‌ఫాం మొదలు నుంచి చివరి వరకు చేరుకునేందుకు కనీసం 15 నిమిషాలు పడుతున్నది. రద్దీ సమయాల్లో లిఫ్టులు, ఎస్కలేటర్లు పనిచేయక పోవడం నిత్యకృత్యం.**

సామాన్య ప్రజలు ప్రయాణించే ప్యాసింజర్ రైళ్లను రద్దుచేయడం, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో అన్ రిజర్వ్‌డ్ బోగీల సంఖ్య తక్కువగా ఉండటం వల్ల స్లీపర్ క్లోచ్‌లలో ఇబ్బం దులు ఏర్పడుతున్నాయి. బోగీలలో కెపాసిటీకి మించిన ప్రయాణికులు ఉండటం వలన టాయిలెట్ ఉపయోగం ఎక్కువ. మూత్రశాలల్లో నీరు లేకపోవడం, భరించలేని దుర్వాసన వెదజల్లుతున్నదని ప్రయాణికులు వాపోతుం డటం గమనార్హం. బోగీల్లో అపరిశుభ్రత ప్రయాణికుల ఆరోగ్య సమస్యలకు కారణమవుతున్నది. ఒకే రైలును పేరు మార్చి వివిధ రూట్లలో తిప్పడం వల్ల బోగీలను, టాయ్ లెట్లను శు భ్రపరచడం, బెర్తులు, సీట్లు, చెడి పోయిన నల్లాలు, పైపుల మరమ్మతు చేసే సమయం కూడా ఉండటం లేదని అధికారులు నిర్లక్ష్యంగా సమాధానమిస్తున్నారు. ఒక్కోసారి ఎటువంటి ముందస్తు సూచనలు తెలపకుండా ప్యాసింజర్ రైళ్లు రద్దుచేయడం లేదా ఎక్స్‌ప్రెస్ రైళ్ల గమ్యం తగ్గించడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ వారంలో మిగ్‌జాం తుఫాన్ వల్ల రైళ్లు రద్దుచేశారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో రద్దుచేయడం మంచిదే, కానీ, తుపాన్ ప్రభావం లేని ఖాజీపేట, విజయవాడ జంక్షన్ల మధ్య ప్రతిరోజు నడిచే ప్యాసింజర్ రైళ్లను రద్దు చేయడం వల్ల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. అయినా కేంద్రంలోని పాలకులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. వారు కేవలం హామీలు, గ్యారంటీలకు పరిమితమయ్యారు. రైల్వేలు ప్రజల సొమ్ముతో నిర్మించినవి. అందుబాటు ధరల్లో సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత. ప్రజల వద్ద వసూలు చేసిన పన్నులు ద్వారా వచ్చిన సొమ్ముతో ప్రయాణికుల సౌకర్యాలు మెరుగుపరచాలి. వయో వృద్ధులకు గతంలో ఇచ్చిన రాయతీలు పునరుద్ధరించాలి. కేంద్ర ప్రభుత్వం అతి తక్కువ ఖర్చుతో చంద్రయాన్‌కు రాకెట్ పంపినప్పుడు అంతకన్నా తక్కువ ఖర్చుతో రైళ్ల సంఖ్య పెంచి స్టేషన్లలో మౌలిక సదుపాయాలు, నూతన ప్యాసింజర్ రైళ్లు, బోగీల సంఖ్య పెంచవచ్చు. సుఖవంతమైన,



# ఎవరా గూఢచారి?

కల్యాణ్‌రామ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'డెవిల్'. 'ది బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్' ఉపశీర్షిక. స్వీయ దర్శకనిర్మాణంలో అభిషేక్ నామా తెరకెక్కిస్తున్నారు. పీరియాడిక్ స్పై థ్రిల్లర్ కథాంశమిది. సంయుక్తా మీనన్ కథానాయిక. ఈ చిత్రాన్ని ఈ నెల 29న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేయబోతున్నారు. ఈ సందర్భంగా గురువారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. దర్శకుడు మాట్లాడుతూ 'ఎవరికీ అంతు పట్టని ఓ రహస్యాన్ని ఛేదించే బ్రిటీష్ ఏజెంట్‌గా కల్యాణ్‌రామ్ పాత్ర కొత్త పంథాలో ఉంటుంది. భారీ యాక్షన్‌తో పాటు థ్రిల్లింగ్ అంశాలతో సాగుతుంది. కల్యాణ్‌రామ్ భిన్న గెటప్స్‌లో కనిపిస్తారు. ఆయన లుక్స్‌కు మంచి స్పందన లభిస్తున్నది. పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయబోతున్నాం' అన్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: సౌందర్‌రాజన్, సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు: శ్రీకాంత్ విస్సా, నిర్మాత, దర్శకత్వం: అభిషేక్ నామా.



# విద్యార్థిగా సూర్య

తమిళ అగ్ర హీరో సూర్య ప్రయోగాలకు పెట్టింది పేరు. కమర్షియల్ సినిమాలతో పాటు సామాజిక ఇతివృత్తాలను ఎంచుకొని సినిమాలు చేస్తుంటారు. ఆకాశం నీ హద్దురా, జై భీమ్ వంటి చిత్రాలు స్ఫూర్తివంతమైన కథాంశాలతో ప్రేక్షకాదరణ పొందాయి. ప్రస్తుతం సూర్య పీరియాడిక్ చిత్రం 'కంగువ'లో నటిస్తున్నారు. వచ్చే వేసవిలో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో సుధా కొంగర దర్శకత్వంలో తన తదుపరి సినిమాకు సిద్ధమవుతున్నారు సూర్య. వీరిద్దరి కాంబినేషన్‌లో గతంలో 'ఆకాశం నీ హద్దురా' వంటి సూపర్‌హిట్ చిత్రమొచ్చిన విషయం తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం 1965లో తమిళనాడులో జరిగిన యధార్థ సంఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నట్లు తెలిసింది. హిందీ భాషకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన రాజేంద్రన్ అనే వ్యక్తి జీవిత కథ ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు తెలిసింది. ఈ సినిమాలో సూర్య విద్యార్థి నాయకుడిగా కనిపిస్తారని సమాచారం.

# ఆ డైలాగ్‌తో పడిపోయా!

ఈ ఏడాది ఫిబ్రవరిలో బాలీవుడ్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రాను వివాహమాడింది అగ్ర కథానాయిక కియారా అద్వాణీ. 'షేర్షా' చిత్రంలో వీరిద్దరూ కలిసి నటించారు. అక్కడే ఈ జంట మధ్య ప్రేమ చిగురించింది. అనంతరం వివాహ బంధంతో ఒక్కటయ్యారు. ఈ నేపథ్యంలో ఇటీవల 'కాఫీ విత్ కరణ్' షోలో పాల్గొన్న కియారా అద్వాణీ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పలు ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. భర్త సిద్ధార్థ్ మల్హోత్రా తనకు లవ్ ప్రపోజ్ చేసిన క్షణాలను గుర్తుచేసుకుంది. ఆమె మాట్లాడుతూ 'సిద్ధార్థ్ కుటుంబ సభ్యులతో కలిసి ఓసారి రోమ్ టూర్‌కు వెళ్లాను. అక్కడ ఓ రోజు క్యాండిల్ లైట్ డిన్నర్ చేసిన తర్వాత రోమ్ వీధుల్లో సరదాగా నడుచుకుంటూ వెళ్తున్నాం. అప్పుడు ఓ వ్యక్తి మా దగ్గరకు వచ్చి వయోలిన్ ప్లే చేస్తూ పాట వినిపించాడు. వెంటనే సిద్ధార్థ్ మోకాళ్లపై కూర్చొని 'షేర్షా' సినిమాలోని 'ఢిల్లీ కా సీదా సాదా లుండా హూ' (ఢిల్లీకి చెందిన ఓ సాధారణ అబ్బాయిని) అనే డైలాగ్ చెప్పి లవ్ ప్రపోజ్ చేశాడు. ఏదో తెలియని ఆనందంలో వెంటనే ప్రేమకు అంగీకారం తెలియజేశా. మా స్నేహితుడొకరు ఈ సంఘటనను వీడియో తీశారు. నా జీవితంలో చిరకాలం గుర్తుండిపోయే మధుర జ్ఞాపకమది' అంటూ ఆనందం వ్యక్తం చేసింది.

# కేరళలో గుంటూరుకారం

మహేష్‌బాబు కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న 'గుంటూరు కారం' చిత్రం నిర్మాణం నుంచే ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నది. ఈ సినిమా ఫస్ట్‌గ్లింప్స్‌తో పాటు ఇటీవలే విడుదల చేసిన ఫస్ట్ సింగిల్ 'ధమ్ మసాలా' సంగీత ప్రియులను ఆకట్టుకుంది. దీంతో రెండో గీతంపై ఆసక్తినెలకొంది. ఈ పాటను సోమవారం విడుదల చేయబోతున్నట్లు చిత్ర నిర్మాత నాగవంశీ ఎక్స్ (ట్విట్టర్) ద్వారా తెలిపారు. ఇదిలా వుండగా ఈ సినిమాకు సంబంధించిన తాజా అప్‌డేట్ వెలువడింది. ప్రస్తుతం కేరళలోని సుందరమైన లొకేషన్లలో ఓ రొమాంటిక్ గీతాన్ని తెరకెక్కిస్తున్నారని తెలిసింది. ఈ షెడ్యూల్ అనంతరం చిత్రబృందం హైదరాబాద్‌లో మరో కీలక షెడ్యూల్‌కు ప్లాన్ చేస్తున్నారని సమాచారం. ప్రకాష్‌రాజ్, బ్రహ్మానందం, జగపతిబాబు, జయరాం తదితరులు నటిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకురానుంది.



Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710